నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 29-4-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 237 | పేజీలు: 4 | వెల: రూ.1/-

జిహెచ్ఎంసి కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన కేంద్రబృందం

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): నగరంలో కరోనా నివారణ, ఇతర సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను కేంద్ర బృందం మంగళవారం నాడు పరిశీలించింది. ఈ సందర్భంగా కంట్రోల్ రూం నుంచి అందిస్తున్న సేవలను కేంద్ర బృందం తెలుసుకుంది. మంత్రులు, జీహెచ్ఎంసీ చేపట్టిన కార్యక్రమాల వీడియోలను బృంద సభ్యులు వీక్షించారు. కంట్రోల్ రూమ్‌కు నిత్యం 500కు పైగా ఫోన్ కాల్స్ వస్తున్నాయని.. అదీ కూడా ఆహారం, నిత్యావసరాలపైనే ఎక్కువ ఫోన్లు వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా కూలీలు, దివ్యాంగులకు ఆహారం అందించడంలో సాయం చేస్తున్నట్లుగా తెలిపారు. ఆహారం పంపిణీ చేసిన వారి వివరాలను, ఎంతమందికి ఆహారం అందిందనే వివరాలను కేంద్ర బృందం అడిగి తెలుసుకుంది. దాతలు, సాయం కోరిన వారికి ఫోన్ చేసి వివరాలడిగింది. పారిశుద్ధ్య, ఎంటమాలజీ, డీఆర్ఎఫ్ వారి సేవలను కేంద్ర బృందం అభినందించింది.

దారికొస్తున్న కంటైన్‌మెంట్ ప్రాంతాలు

జిహెచ్ఎంసి కార్మికుల కృషి మరువలేనిది
ఎంటమాలజీ విభాగం సేవలతో కరోనా చైన్‌కు కత్తెర
జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కరోనా చైన్ లింక్‌ను తెంచేందుకు కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. వైరస్ వ్యాప్తి నిరూ మ్లన కోసం జీహెచ్ఎంసీలో ఎంటమాలజీ సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా జీహెచ్ఎంసీ సిబ్బంది పని చేస్తున్నాం....వారి పని విధానంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయని తెలిపారు. మంగళవారం హైటెక్ సిటీ సర్కిల్‌లో శేరిలింగంపల్లి జోన్ జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగంలో నిర్వహించిన్న ÷ట్ అగైనేస్ట్ కోవిడ్ -19 కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జీహెచ్ఎంసీ కంటైన్మెంట్లలో చేపట్టిన చర్యలతో వైరస్ వ్యాప్తి నిర్మూలన జరుగుతోందని....దేశం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. పాజిటివ్ కేసుల ఉన్న ప్రాంతాల్లో ఎంటామాలజీ సిబ్బంది ఎంతో ధైర్యంతో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రాణాలు ఎదురొడ్డి పోరాడుతోందని...పోలీస్, హెల్త్ డిపార్ట్‌మెంట్లు 24 గంటలు శ్రమిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో కోటి మంది పై చిలుకు ఉన్న ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా జీహెచ్ఎంసీ కృషి చేస్తోందని తెలిపారు. మీరు ఇళ్లలో ఉండండి..మేము బయట ఉండి పోరాడుతామంటూ జీహెచ్ఎంసీ కార్మికులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారని మేయర్ బొంతు రామ్మోహన్ వెల్లడించారు. కరోనా వైరన్‌ను తరిమికొట్టడంలో ఎంటమాలజీ విభాగం స్పష్టమైన విధానం అనుసరిస్తోందని మేయర్ రామ్మోహన్ చెప్పారు. కరోనాను ఎదుర్కోవడానికి చాలా మంది భయపడ్డారు. కానీ జీహెచ్ఎంసీ సిబ్బంది భయపడకుండా సేవలందిస్తోందని కొనియాడారు. జీహెచ్ఎంసీ పరిధిలోని కంటైన్‌మెంట్, రెడ్ జోన్లలో నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత నెల రోజులుగా ప్రాణాలను పణంగా పెట్టి జీహెచ్ఎంసీ కార్మికులు పని చేస్తున్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కరోనా తగ్గుముఖం పట్టిందన్నారు. దేశ విదేశాల్లో కూడా హైదరాబాద్ గురించి చర్చ జరుగుతోందని మేయర్ తెలిపారు. మన చర్యలు ప్రపంచ దేశాలు ప్రశంసించేలా ఉన్నాయన్నారు మేయర్. ఎంటమాలజీ విభాగం చేపట్టిన ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, ప్రిన్సిపాల్ సెక్రటరీ అరవింద్ కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఎంటమాలజీ సిబ్బందితో మేయర్ ప్రతిజ్ఞ చేయించారు. నగరంలో కరోనావైరస్ వ్యాప్తి నిర్మూలనకు కృషి చేస్తున్న ఎంటమాలజీ సిబ్బందికి మేయర్ బొంతు రామ్మోహన్ అభినందనలు తెలియజేశారు.

కరోనా బాధితులకు ప్లాస్మా థెరపీ

గాంధీలో వైద్యులకు కేంద్రం అనుమతి
కోలుకున్న వారు ప్లాస్మా ఇస్తారని అసదుద్దీన్ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): గాంధీ ఆస్పత్రిలో ప్లాస్మా థెరపీకి కేంద్రం అనుమతి లభించింది. కరోనా నుంచి కోలుకున్న వారి ప్లాస్మాను వైద్యులు సేకరించనున్నారు. సీరియస్ కండీషన్‌లో ఉన్నవారికి ఈ ప్లాస్మా థెరపీ ఉపయోగపడనుంది.

32 మంది ప్లాస్మా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారంటూ.. మంత్రులు కేటీఆర్, ఈటల రాజేందర్‌కు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ లేఖ పంపారు. తబ్లిగీ జమాత్‌లో పాల్గొని కరోనా సోకి, దాని నుంచి కోలుకున్న ముస్లిం సోదరులు కోవిడ్‌తో పోరాడుతున్న ఇతరులకు ప్లాస్మా దానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. కరోనా సోకి అనంతరం కోలుకున్న ఢిల్లీకి చెందిన 300 మంది ముస్లింలు, ఇప్పటికీ కరోనాతో పోరాడుతున్న ఇతరులకు తమ ప్లాస్మాను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తెలంగాణ ప్రభుత్వానికి ఓ లేఖ రాశారు. కరోనా వైరస్ సోకి కోలుకున్న 32 మందిని ఎ÷-లాస్మా దానం చేయాల్సిందిగా తాను స్వయంగా కోరినట్లు తెలిపారు. దానికి వారు సుముఖత వ్యక్తం చేశారని, వారి వివరాలను ప్రభుత్వానికి అందచేస్తున్నా అని ఒవైసీ పేర్కొన్నారు. వైరస్ నుంచి కొలుకున్న 32 మంది వైరస్ బాధితుకుల ప్లాస్మా దానం చేస్తారని వెల్లడించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్‌కు లేఖ రాశారు. కాగా మార్చిలో జరిగిన తబ్లిగీ సదస్సు భారీ స్థాయిలో వ్యతిరేకతను మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. తబ్లిగీలో పాల్గొన్న ముస్లింలు దేశద్రోహులంటూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా వెలిశాయి. ఈ నేపథ్యంలో జమాత్ చీఫ్ మౌలానా సైతం ఎ÷-లాస్మా దాన కార్యక్రమానికి కరోనా నుంచి కోలుకున్న ముస్లింలు ముందుకు రావాలంటూ రంజాన్ సందర్భంగా పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

కూలీల పిల్లలకు చదువు చెప్పించండి: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నారాయణపేట, ఏప్రిల్ 28: ఇటుక చదువు చెప్పించాలని ఇటుక బట్టీల బట్టీలలో పనిచేస్తున్న కూలీల పిల్లలకు యాజమాన్యాలను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇటుక బట్టీలను ఆయన పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ఇటుక బట్టీలు జిల్లాలో ఉన్నాయని చెప్పారు. బట్టీల యాజమాన్యాలు కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వారి పిల్లలకు చదువు చెప్పించాలని ఆదేశించారు.

చరిత్రలో నేటినిజం

కం॥ ప్రేరణ నాసగెడి రీతిగ
తీరున పటాచి త్రుములను తీరాచి పిద్దన
శ్రీ"రాజారవి వర్మ"కు
నీ రాజన మందు జేతు నీయు లాత్మునదనై !!

(ఏప్రిల్ 29 రాజా రవివర్మ జయంతి)

-రాధశ్రీ
సెల్: 9494481210

అన్‌లైన్‌లో ఉగ్రవాదుల రిక్రూట్‌మెంట్

కరోనా అనంతరం సవాళ్లు తప్పవన్న గుటెర్రస్

జెనీవా,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ఆన్‌లైన్‌లో తీవ్రవాదుల రిక్రూట్‌మెంట్ కొనసాగుతున్నట్లు యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెర్రస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కోవిడ్19 మహమ్మారి సమయంలో.. తీవ్రవాదం పెరిగే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యువతలో ఉన్న అసహనం, ఆవేశాన్ని.. కొందరు దుర్వినియోగం చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షోభం కన్నా ముందు నుంచే యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని ఆయన భద్రతా మండలికి విన్నవించారు. అయిదుగురిలో ఒకరు విద్యను అభ్యసించడంలేదని, వారికి ఎటువంటి శిక్షణ కానీ, ఉద్యోగం కానీ లేదన్నారు. ఇక నలుగురిలో ఒకరు.. హింసకు గురవుతున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది సుమారు కోటి 20 లక్షల మంది బాలికలు తల్లులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అనేక సవాళ్లను పరిష్కరించ డంలో విఫలం కావడం వల్లే, రాజకీయ వ్యవస్థలపై ప్రజాగ్రహం పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు.

ఇలాంటి సందర్భంలోనే తీవ్రవాద సంస్థలు.. యువతను రిక్రూట్ చేసుకుంటాయన్నారు. దీంతో ఉగ్రవాదం పెరుగుతుందన్నారు. యువతకు శాంతి, భద్రత సందేశం ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న విపత్కర తరుణంలో ఒక తరాన్ని మనం కోల్పోకూడదన్నారు. శాంతియుతమైన, సురక్షితమైన, సమానమైన సమాజాన్ని నిర్మించాలంటే.. యువతకు అవకాశం కల్పించాలన్నారు.

జాంబాగ్ పళ్ల మార్కెట్లో సిపి పర్యటన

సామాజిక దూరం పాటించాలని వ్యాపారులకు సూచన

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): నగరంలోని అప్జల్‌గంజ్ పరిధి జామ్ బాగ్ ప్రాంతంలో సీపీ అంజనీకుమార్ మంగళవారం పర్యటించారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో విధించిన లాక్‌డౌన్ అమలును ఇతర పోలీసు అధికారులతో కలిసి సీపీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పండ్ల వ్యాపారుస్తులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనీకుమార్ మాట్లాడుతూ... పోలీసు సిబ్బంది ప్రజల క్షేమం కోసమే పనిచేస్తున్నరన్నారు. కరోనా నియంత్రణకు ప్రజలు తప్పనిసరిగా సామాజికదూరం, శుభ్రత పాటించాలన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలు తమ ఇంట్లోనే ప్రార్థనలు చేసుకోవాలని పేర్కొన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

లాక్‌డౌన్ కారణంగా నిరుపేదలు, పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10 లోని కృష్ణాపురంలో నిరుపేదలు, పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్ కు తెలంగాణ మైనార్టీ కమిషన్ ఆధ్వర్యంలో ఎయిమ్ ఏషియా సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు 40 మందికి బియ్యం, కందిపప్పు, మంచి నూనె అందజేశారు. లాక్‌డౌన్ అమలవుతున్నప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుపేదలు, పారిశుద్ధ్య కార్మికులకు ఎయిమ్ ఏషియా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తోంది. ఇప్పటికే కరీంనగర్, సంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. లాక్‌డౌన్ అమల్లో ఉన్నంత వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ బి. శంకర్ లూక్, ఎయిమ్ ఏషియా ప్రతినిధులు మోజెస్ చిన్నప్ప, బిశ్వరంజన్, నిరంజన్ కన్నా, జాన్, సలామన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై కూరగాయల వ్యాపారి దాడి

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): బోరబండలో ఓ కూరగాయల వ్యాపారి.. కానిస్టేబుల్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బస్తీ మార్కెట్‌లో జనం రద్దీని నివారించేందుకు కానిస్టేబుల్ శంకర్ వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడున్న ఓ కూరగాయల వ్యాపారి.. కానిస్టేబుల్‌పై రాళ్లతో దాడి చేశాడు. రాళ్ల దాడిలో శంకర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కూరగాయల వ్యాపారి పరారీలో ఉన్నాడు. కానిస్టేబుల్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు పోలీసులు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గుముఖం

దేశ వ్యాప్తంగా 80 జిల్లాల్లో కేసులు నిల్
మీడియా సమావేశంలో కేంద్రమంత్రి హర్షవర్ధన్ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గుముఖం పడుతోందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ అన్నారు. గడిచిన ఏడు రోజుల్లో దేశ వ్యాప్తంగా 80 జిల్లాల్లో ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అలాగే 47 జిల్లాల్లో గత 14 రోజులుగా కొత్త కేసులు వెలుగుచూడలేదని, గత 21 రోజుల్లోనూ 39 జిల్లాలో కరోనా కేసులు నమోదుకాలేదని వెల్లడించారు. ఇక గడిచిన 28 రోజుల్లో దేశ వ్యాప్తంగా 17 జిల్లాల్లో కేసులేమీ వెల్లడికాలేదని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో హర్షవర్ధన్ వివరాలను వెల్లడించారు. వైరస్ కట్టడికి దేశ వ్యాప్తంగా విధించిన లాక్‌డౌన్ వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో పాజిటివ్ కేసుల సంఖ్య పెరగడం ఆందోళనకరంగా ఉందని, దీనిపై స్థానిక అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. కాగా గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 1543 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. దీంతో దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య 29435కి చేరిందన్నారు.

ఇప్పటివరకు 6,869 మంది కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జి కాగా, 934 మంది మృతిచెందారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో 21,632 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయన్నారు

నీతి ఆయోగ్ ఆఫీసర్‌కు కరోనా

ఇదిలావుంటే ఢిల్లీలోని నీతి ఆయోగ్ ఆఫీసులో పనిచేస్తున్న ఓ ఆఫీసర్‌కు కరోనా పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో అక్కడ ప్రోటోకాల్ పాటిస్తున్నారు. ప్రస్తుతం బిల్డింగ్‌ను సీజ్ చేశారు. రెండు రోజుల పాటు ఆ బిల్డింగ్‌లో శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ డిప్యూటీ సెక్రటరీ అజిత్ కుమార్ తెలిపారు.

ఆరోగ్య శాఖ ఆదేశాల ప్రకారం బిల్డింగ్‌ను మూసివేస్తున్నారు. ఇక పాజిటివ్ వచ్చిన అధికారితో టచ్‌లో ఉన్నవారిని క్వారెంటైన్‌లోకి వెళ్లాలని ఆదేశించారు.

75మంది ఆసుపత్రి సిబ్బందికి కరోనా

ఢిల్లీలోని 75 మంది స్టాఫ్‌కు కరోనా సోకింది. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసులకు కూడా పాజిటివ్‌గా తేలింది. ఒకే కుటుంబానికి చెందిన అనేక మంది కరోనా బారిన పడ్డారని ఢిల్లీ ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా బాధితుల సంఖ్య 3108కి చేరింది. నిన్న ఒక్కరోజే 190 కేసులు బయటపడ్డాయి. ఇప్పటివరకూ 877మంది కోలుకున్నారు. 11 మంది వెంటిలేటర్‌పై ఉన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 54మంది చనిపోయారు. 13 రోజుల్లో కేసులు రెట్టింపు అవుతున్నాయని ఢిల్లీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యేంద్ర జైన్ తెలిపారు. మరోవైపు ఢిల్లీలో లాక్‌డౌన్‌కు సంబంధించి కొన్ని సడలింపులు ఇచ్చారు. ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు, పశు వైద్యులపై ఆంక్షలు తొలిగాయి. వైద్య ఆరోగ్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, శాస్త్రవేత్తల ప్రయాణాలపై ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆంక్షలు తొలగించింది. పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల దుకాణాలు తెరుచుకునేందుకు కూడా ప్రభుత్వం అనుమతిచ్చింది. ప్రస్తుత సీజన్‌లో ఫ్యాన్ల అమ్మకాలు ఎక్కువగా జరగాల్సి ఉన్నా అతి తక్కువగా వినియోగదారులు వస్తున్నారని దుకాణాల యజమానులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి వ్యూహాత్మక వర్కింగ్ గ్రూప్ : మంత్రి కేటీఆర్

.కేంద్ర ఐటిశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కెటి రామారావు

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కోవిడ్ తదనంతర ప్రపంచానికి టెక్ సెల్యూషన్స్‌ను త్వరగా అభివృద్ధి చేసి అందించే సామర్థ్యం భారత్‌కు ఉందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఐటీ పరంగా సానుకూల పరిణామాలను వివరించారు. అందుకుగాను ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని ఉద్భుతంగా ప్రోత్సహించా లన్నారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు.

డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ పాలనా సామర్థ్యాలను పెంచడంపై రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ... ఇంటర్‌నెట్‌పై మనం ఆధారపడటం పెరిగేకొద్ది నెట్‌వర్క్ సామర్థ్యాలు, సైబర్ భద్రత సమస్యలు ఉత్పన్నమౌతాయి. కావునా వీటిపై దృష్టి సారించి బలోపేతం చేసుకోవాలన్నారు. చిన్న, మధ్యతరహా ఐటీ పరిశ్రమలను ఆదుకునేందుకు ఆర్థిక ప్రయోజనాల్ని చేకూర్చాల్సిందిగా ప్రోత్సాహాకాలను ప్రకటించాలన్నారు. విద్య, ఆరోగ్యం, వాణిజ్యం, ఎమర్జింగ్ టెక్నాలజీస్ మొదలైన వాటిలో డిజిటల్ పరిష్కారాలను అన్వేషించడానికి ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల నాయకులు, మేధావులతో కలిపి వ్యూహాత్మక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని కేటీఆర్ సూచించారు. ఈ సలహాను స్వీకరిస్తూ కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు. తన సలహాలను అంగీకరించినందుకుగాను కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

తీవ్రంగా దెబ్బతిన్న వరి, మొక్కజొన్న
పంట పొలాల్లోనే రాలిపోయిన గింజలు
50 మండలాల్లో 27,380 రైతులకు నష్టం

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): అకాల వర్షంతో నష్టపోయిన తమనను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. చేతికొచ్చిన పంట కాస్తా అకాల వర్షాలకు కొట్టుకు పోయిందన్నారు. దీంతో పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల, వడగండ్ల వర్షాల కు 61 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రాథమిక పంట నష్టం అంచనా నివేదికను ప్రభుత్వానికి నివేదించింది. దీని ప్రకారం ఈ నెల 3వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగిన పంట నష్టం 61 వేల ఎకరాలుగా ఉంది. ఇందులో ప్రధానంగా వరి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. 59 వేల ఎకరాల్లో వరి పంటకే నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన వరి కోత సమయంలో తీ వ్ర గాలులు, వడగండ్లకు గింజలు పంట పొలాల్లో నే రాలిపోయాయి. అదే సమయంలో కోత కోసి కుప్ప పోసిన వరిధాన్యం కూడా తడిసిందని వ్యవసాయ శాఖ నివేదించింది. అయితే ఇది ఎంత మొత్తంలో ఉంటుందనేది పేర్కొనలేదు. జొన్న పంట వెయ్యి ఎకరాల్లో నష్టపోయింది. స్కేల్ ఆఫ్ రిలీఫ్ ప్రకారం ప్రాథమిక నష్టం అంచనా రూ.331 కోట్లుగా లెక్కించారు. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, వనపర్తి, మెదక్, యదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జనగాం, నాగర్‌కర్నూల్, నారాయణ్‌పేట, సిద్ధిపేట, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, మహబూబాబాద్, వరంగల్ రూరల్, కామారెడ్డి, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో పంట నష్టం వాటిల్లింది. మొత్తం 150 మండలాల్లో 27,380 రైతులు అకాల వర్షాలకు నష్టపోయినట్లు నివేదికలో పేర్కొన్నారు. పంట నష్టంపై పూర్తి అంచనాకు త్వరలో ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అలాగే యాసంగిలో పంటల బీమా కట్టిన రైతులు ఇన్సురెన్స్ కంపెనీలకు సమాచారం ఇవ్వాలని వ్యవసాయ శాఖ సూచించింది.

అప్పుడే విని జాగ్రత్తపడితే ఇంత అనర్థం జరిగేది కాదు-డబ్ల్యూహెచ్‌వో

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి విషయంలో తాము ముందే హెచ్చరించామని, అప్పుడే విని జాగ్రత్తపడితే ఇంత అనర్థం జరిగేది కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) పేర్కొన్నది. పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి డబ్ల్యూహెచ్‌వో అధ్యక్షుడు టెడ్రోస్ అధనామ్ గెబ్రెయేషన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2020, జనవరి 30 నాడే అంతర్జాతీయంగా కొవిడ్-19 అత్యవసర పరిస్థితి ప్రకటించిందని టెడ్రోస్ గుర్తుచేశారు.

అప్పటికీ చైనాయేతర దేశాల్లో 82 కేసులు మాత్రమే ఉన్నాయని, ఒక్క మరణం కూడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అప్పుడు తమ హెచ్చరికలు విని జాగ్రత్తపడిన దేశాలు మిగతా దేశాలకంటే మెరుగ్గా ఉన్నాయని టెడ్రోస్ గెబ్రెయేషన్ తెలిపారు.

కిట్లపై చైనా వివరణ

చైనా కరోనా కిట్లను ఉపయోగించద్దొన్న భారత్ సూచనపై చైనా స్పందించింది. ర్యాపిడ్ టెస్టుల్లో ఫలితాలు తేడాగా రావడంతో... చైనా టెస్టింగ్ కిట్లపై సందేహం నెలకొంది. ఈ క్రమంలోనే వాటిని ఉపయోగించొద్దని ఐసీఎంఆర్ దేశంలోని అన్ని రాష్ట్రాలకు సూచించింది. అయితే దీనిపై చైనా తన వాదనను చెప్పుకొచ్చింది

. కిట్ల దిగుమతి, స్టోరేజీ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకుండా... చైనా ఉత్పత్తులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడింది.

చైనా గుడ్‌విల్, నిబద్ధతను భారత్ గౌరవిస్తుందని తాము భావిస్తున్నట్లు తెల్పింది. అటు పూణెలోని వైరాలజీ కిట్స్‌ను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు., ఐసీఎంఆర్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని, త్వరలోనే సమస్యకు పరిష్కారంభిస్తుందని చైనా రాయబారి ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఫలితాల్లో తేడాలు రావడంపై క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించి.. తదనుగుణంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

లాలూకు కరోనా ముప్పుంది

వెంటనే విడుదల చేయాలన్న ఆర్జెడి

పాట్నా,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): పశువుల దాణా కుంభకోణంలో జైలుశిక్ష అనుభవిస్తున్న బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్‌కు కరోనా సోకే అవకాశం ఉందికనుక ఆయనను వెంటనే విడుదల చేయాలని రాష్ట్రీ జనతదళ్ (ఆర్జేడీ) డిమాండ్ చేసింది. లాలూ ప్రస్తుతం జార్ఖండ్‌లో జైలుశిక్ష అనుభవిస్తున్నారు. అనారోగ్యం కారణంగా లాలూను జైలు అధికారులు ప్రస్తుతం ఓ ఆస్పత్రిలో ఉంచారు. ఆయన ఉన్న వార్డులో వరుసగా రెండో పేషంటుకు కరోనా పాజిటివ్ వచ్చింది. ఆ ఇద్దరికీ చికిత్స చేసిన డాక్టరే లాలూకు చికిత్స చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లాలూకు వైరస్ సోకే అవకాశముంది కనుక ఆయనను పెరోల్‌పై విడుదల చేయాలని లాలూ కుమారుడు, ప్రస్తుతం ఆర్జేడీ వ్యవహారాలు చూస్తున్న తేజస్వి యాదవ్ డిమాండ్ చేశారు. తన తండ్రి వయసు ప్రస్తుతం 72 సంవత్సరాలని, అనేకరకాల ఆరోగ్య సమస్యలతో ఆయన బాధపడుతున్నారని కూడా గుర్తు చేశారు. లాలూను పెరోల్‌పై విడుదల చేసే విషయమై జార్ఖండ్ ప్రభుత్వం న్యాయసలహాలు తీసుకుంటున్నది.

చిన్నారి ట్వీట్‌కు ఎంపి సంతోష్ ఫిదా

కరోనా కోసం సామాజిక దూరం తప్పదని వినతి

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు స్వీయ నియంత్రణ, భౌతిక దూరం పాటించడం ఒక్కటే మందు అని తెలిసిందే. ఈ క్రమంలో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా లాక్‌డౌన్ ను అమలు చేస్తున్నాయి. కాగా కొంత మంది లాక్‌డౌన్ నియమాలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా రోడ్లపైకి వస్తున్నారు. వీరి కట్టడికి పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు అమలు చేస్తున్నారు. అయినా ఇంకా పలువురి ధోరణి మాత్రం మారడం లేదు. దీనిపై ఓ చిన్నారి తీవ్

గడిచే రోజుల్లో ఎవరు గొప్ప? ..!

నేటినిజం
బుధవారం 29-4-2020

గడిచే రోజుల్లో ఎవరు గొప్ప? ఎవరు సాధారణం అనుకుంటే మన మనసు చెప్పే సమాధానమే నిజమని మనం అనుకోలేము. ఎందుకంటే మన మనసు మనల్నే చూపుతుంది. మనదే నిజమంటుంది. మనమే అమాయకులమంటుంది. మనదే జీవితం అంటుంది. కానీ ఏది నిజం అని తెలుసుకోవాలంటే సాధన తప్పనిసరి. ఈ విచిత్ర సూత్రం మనకు మనం అనుకున్నంత త్వరగా కొరుకుడు పడదు.

మింగుడు అసలే పడదు. మనకే తెలియదు మనం దేనికోసం వెదుకుతున్నామో? మనకే తెలియదు మనం దేనిని అంగీకరిస్తున్నామో, మనకే తెలియదు మనం ఎవరిని, ఎందుకు , ఎంతగా ఇష్టపడుతున్నామో, అంతకంటే ఎంతగా కష్టపెడుతున్నామో, ఎంతగా నష్టానికి గురిచేస్తున్నామో..! వీటన్నింటికి ఒకటే సమాధానం అన్వేషణ. ఆ అన్వేషణ శారీరకమైనదా అంటే అది కాదు. మానసికమైనదే అనుకున్నా కాదు.

అన్వేషణ అనేది భక్తితత్వమైనది. ఈ అన్వేషణలో ఆశక్తి ఉండాలి. శక్తి ఉండాలి. తెలుసుకోవాలనే తపన ఉండాలి. అదే భక్తి. అదే ప్రేమ. అదే మనల్ని చివరికంటా నడిపించే ఆరాధన.. ఆత్మయోగానికి ఎవరెన్ని అర్థాలు చెప్పినా , ఎన్ని విధాలుగా నిర్వచించినా భక్తే సమాధానం. భక్తిని మించిన యోగం, ఆసక్తిని మించి భోగం మరొకటి లేదు. ఉండదు కూడా. అలాంటి భక్తిని ఎవరెన్ని విధాలుగా తెలియజేసినా అది యోగమే. అత్యున్నత, అత్యుత్తమ స్థాయికి మించిన అదృష్టమే. గీతలో శ్రీకృష్ణుడు అర్జునుని యోగివి కావాలన్నాడు. ఆ తర్వాత ఆయనే భక్తి యోగం, కర్మయోగం, రాజయోగం లాంటి అనేక యోగాలను బోధించాడు. యోగం భగవంతుడికి సంబంధించినదే కాదు. ఆత్మకు సంబంధించింది కూడా!

ఉదాహరణకు పువ్వుల్ని గురించి తెలుసుకుందాం. గులాబీని చూస్తూ ' అబ్బ! ఎంత సౌందర్యంగా ఉందో అనుకుంటాం! కానీ ఆ గులాబీ రావడానికి ఆ విత్తనం ఎంత బాధపడిందో? బయటపడి మొక్కగా రావడానికి ఎంతగా నొప్పిని భరించిందో? ఆ మొక్క చెట్టుగా ఎదగడానికి ఎన్ని ఆటుపోట్లను తట్టుకుందో? ఎదిగి అందులోని ఒక మొగ్గ పువ్వుగా పూసి పదిమందికి అందంగా కనిపించడం వెనుక ఎంత ఆవేదన దాగుందో మనకు తెలియదు. తెలియజెప్పినా మనకు వద్దు పొమ్మని చెబుతాము. ఒక ఉదయం సూర్యారాధనలో మమైకమైన సమయం చూసి చటుక్కున తెంపి దేవుని పాదాలచెంతో లేక తలకు అలంకారంగానో లేక మరేరకమైన సౌందర్యాకృతిలోనో మారిపోతుంది. అలాగే మల్లె, అలాగే మరే ఇతర పువ్వు అయినా. భగవంతుని అలంకరించాలన్నా, తలను అలరించాలన్నా ఎన్ని మొక్కలు గుండెలు బాదుకుంటాయో, ఎన్ని ప్రాణాలు విలవిలలాడుతాయో మనకు అంచనాలేదు. ఒక పువ్వు అందం గురించి వినడమే కాకుండా, దానిలోని సౌకుమార్యం, సౌందర్యం, వర్ణం, పరిమళం ఇవన్నిటి వెనుక ఒక బోధ ఉంది. ఒక మనిషి నవ్వాలంటే ఎంత ప్రయత్నం చేయాలి? ఒక పువ్వు పరిమళించాలన్నా అంతే కసరత్తు చేయాలి. అలా ప్రకృతిలో దేనిని మనం స్పర్శించి తరించాలన్నా, మనం ఎవరిని తట్టి పలకరించాలన్నా యోగం ఉండితీరాలి..!!

ఒడిషా సిఎం పట్నాయక్ పెద్దమనసు

జర్నలిస్ట్ కుటుంబానికి 15 లక్షల ఎక్స్‌గ్రేషియా

భువనేశ్వర్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా కారణంగా మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబానికి 15 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ప్రకటించారు. ప్రాణంతక కరోనా మహమ్మరి పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జర్నలిస్టులు పోషిస్తున్న బాధ్యత అనిర్వచనీయం అని పేర్కొన్నారు. విధినిర్వహణలో ఏ జర్నలిస్ట్ అయినా వైరస్ బారిన పడి చనిపోతే ఆయా కుటుంబాలకు 15 లక్షల రూపాయాల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు. ఈ కష్టకాలంలో తమ ప్రాణాలనే పణంగా పెట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని ట్వీట్ చేశారు. సిఎం ఉదారతపై జర్నలిస్ట్ సంఘాలు కూడా అభినందిస్తున్నాయి.

దేశంలో కొత్తగా 1,543 కరోనా కేసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 1,543 కరోనా కేసులు నమోదుకాగా, 62 మంది మృతిచెందారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. దీంతో ఇండియాలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 29,435కి చేరింది. ఇప్పటివరకు 6,869 మంది కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జి కాగా, 934 మంది మృతిచెందారు. ప్రస్తుతం దేశంలో 21,632 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. కాగా, మహారాష్ట్రలో అత్యధికంగా 8,590 కరోనా కేసులు నమోదు కాగా, 369 మంది మృతిచెందారు. గుజరాత్‌లో 3,548, ఢిల్లీలో 3,108, మధ్యప్రదేశ్‌లో 2,168, రాజస్తాన్‌లో 2,262, ఉత్తరప్రదేశ్ 1,955, తమిళనాడులో 1,937 కేసులు నమోదయ్యాయి.

యూపిలో ఇద్దరు పూజారుల హత్య

లక్నో,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. ఓ గుడిలో ఇద్దరు పూజారులు హత్యకు గురయ్యారు. ఈ ఘటన యూపీలోని బులంద్ షహర్ ఆలయంలో వెలుగుచూసింది. ఈ ఘటనపై బులందర్ షహర్ ఎస్ ఎస్ పీ సంతోష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ..గుడిలో ఇద్దరు పూజారుల మృతదేహాలు గుర్తించామన్నారు. చింతా ప్రాంతానికి చెందిన ఇద్దరు పూజారులు ఇటీవల ఓ వ్యక్తి ని దూషించారు.దీంతో ఆ వ్యక్తి ఇద్దరు పూజారులను హత్య చేశాడు. ఈ ఘటనపై ప్రాథమికంగా దర్యాప్తు జరిపి నిందితుడిని అరెస్ట్ చేశామని వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు కొనసాగిస్తున్నా మన్నారు. పూజారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించామని, పోస్టుమార్టం నివేదిక ద్వారా మరిన్ని విషయాలు తెలిస్తే,అవకాశం ఉంటుందని చెప్పారు.

రాజస్థాన్‌లో కొత్తగా మరో 66 పాజిటివ్ కేసులు

జైపూర్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): రాజస్థాన్‌లో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉన్నది. మంగళవారం కొత్తగా మరో 66 మందికి కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో మొత్తం కరోనా కేసుల సంఖ్య 2,328కి చేరింది. కొత్తగా నమోదైన కేసుల్లో కోటాకు చెందినవారు 19 మంది, జైపూర్ వాసులు 17 మంది, జోధ్‌పూర్‌కు చెందిన వారు 13 మంది, అజ్మీర్‌కు చెందినవారు 11 మంది ఉన్నారు. ఇక టోంక్ నుంచి ముగ్గురు, ధోల్పూర్ నుంచి ఇద్దరు, సికార్ నుంచి ఒకరు కూడా కరోనా బారినపడ్డవారిలో ఉన్నారు.

విద్యారంగంలో భారీ సంస్కరణ

జగనన్న విద్యా దీవెన పథకానికి సిఎం శ్రీకారం
దాదాపు 12లక్షల మంది విద్యార్థులకు లబ్ది
విద్యార్థుల కర్చులన్నీ చెల్లించేలా పథకం రూపకల్పన
గత బకాయిలు 1880 కోట్లు కూడా పూర్తిగా చెల్లింపు
వీడియో కానఫరెన్స్ ద్వారా ప్రకటించిన సిఎం జగన్

అమరావతి,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త పథకం ప్రారంభమైంది. 'జగనన్న విద్యా దీవెన' పథకాన్ని తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ పథకం ద్వారా దాదాపు 12లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఈ సందర్భంగా సీఎం.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, విద్యార్థుల తల్లులతో మాట్లాడారు. విద్యా దీవెనలో భాగంగా రెండు పథకాలు తీసుకొచ్చాం. బోర్డింగ్, లాడ్జింగ్..పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వమే చెల్లిస్తుంది. పిల్లలకు మనం ఇవ్వగలిగే ఆస్తి ఒక్క చదవే అని పేర్కొన్నారు. మంచి చదువుతోనే పేదల బతుకులు మారుతాయి. మార్చి 31వరకు ఉన్న పూర్తి బకాయిలను ఇస్తున్నాం. 2018-19లో గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ.1880 కోట్లు పూర్తిగా చెల్లిస్తున్నట్లు కూడా సిఎం వెల్లడించారు. ఈ ఏడాదికి సంబంధించి ఒక్క పైసాకూడా బకాయి లేకుండా చెల్లిస్తున్నాం. 2020-21లోనూ ప్రతి త్రైమ్రాసికం తర్వాత తల్లుల ఖాతాలో

డబ్బులు వేస్తాం. కళాశాలల్లో సదుపాయాలు లేకపోతే 1902కు తల్లులు ఫోన్ చేయవచ్చని సీఎం వివరించారు. ఈ పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఇంతకు ముందు తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఈ పథకం తీసుకువచ్చారని.. అంతవరకూ ఎవరూ కూడా దీని గురించి ఆలోచన చేయలేదని సీఎం జగన్ గుర్తుచేశారు. బోర్డింగ్, లాడ్జింగ్ కోసం వసతి దీవెన, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యా దీవెన అనే రెండు పథకాలను తీసుకోచ్చామని తెలిపారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ. 4 కోట్లకు పైగా నిధులు విడుదల చేశారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఎన్నడూ లేని విధంగా పూర్తి ఫీజును రీయింబర్స్‌మెంట్ అందజేయనున్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1,880 కోట్ల బకాయిలను కాలేజీలకు చెల్లించారు.

పెద్ద చదువులు చదవగలిగితేనే పేదరికం పోతుందని, అప్పులు పాలు కాకుండా పెద్ద చదువులు చదివితేనే పేదవాళ్ల తలరాతలు మారుతాయని, బతుకులు మారుతాయని నాన్నగారు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. రాష్ట్రంలో నాన్నగారు ఉన్నప్పుడు ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణాల్లోని పేదలందరికీ పూర్తి భరోసా ఉండేది. సీఎం స్థానంలో మనసున్న మహారాజు ఉండేవాడని ఒక భరోసా ఉండేది. ఆయన చనిపోయాక ఈ పథకాన్ని పూర్తిగా నీరుగారుస్తూ పోయారు. చాలీచాలని ఫీజులు ఇవ్వడం, ఇచ్చామంటే ఏదో ఇచ్చామన్నట్లుగా ఇవ్వడం చేశారు. ఫీజులు ఎలా ఇవ్వాలన్న ఆలోచన కాకుండా ఎలా కత్తిరించాలి.. అని ఆలోచన చేసి.. చాలీచాలని ఫీజులు ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో గోపాల్ అనే ఒక తండ్రి.. తన ఇంటి ముందు తన కొడుకు ఫొటో పెట్టి, ప్లెక్సీ పెట్టి నివాళులు అర్పిస్తున్నాడు. అప్పుడు నేను.. ఏమైందన్నా అని అడిగా. అప్పుడు ఆ తండ్రి బాధపడుతూ చెప్పిన విషయాలు ఎప్పుడూ కూడా నేను మరిచిపోలేనని జగన్ వెల్లడించారు. ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు వస్తే.. ఇంజినీరింగ్ చదువుతానంటే కాలేజీలో చేర్పించా. కానీ చాలీచాలని ఫీజులు ఇచ్చేవారు, మరోవైపు బోర్డింగ్ మెస్ ఛార్జీలు కలిపితే లక్ష రూపాయలు దాటే పరిస్థితి. బాలెన్స్ ఫీజు ఏం చేస్తావు నాన్నా అని నా కొడుకు అడిగాడు. కొన్ని రోజులుగా అప్పో సప్పోచేసి.. చదవించా. సెలవులకు ఇంటికి రాగానే.. మళ్లీ నా కొడుకు అదే ప్రశ్నలు వేశాడు.

కేసీఆర్ ఆరిక దార్శనికతకు ఇదే తరుణం

హైదరాబాద్, ఏప్రిల్ 28:కరోనా నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థికస్థితి అధ్వాన్నంగా తయారయ్యింది. అగ్రరాజ్యం అమెరికా కూడా విలవిల్లాడుతోంది. విపత్తు సమయంలో తామేమీ తప్పించుకోజాలమని అగ్రరాజ్యం నిరూపించింది. కరోనాకు కేంద్రబిందువైన చైనా పరిస్థితి కూడా అంతగా బాగున్నట్లుగా భావించడానికి లేదు. మరోవైపు చైనాపై ఆంక్షలకు ఆమెరికా కాలుదువ్వుతోంది. అమెరికా కాలు పెడితే అందుకు సై అనేందుకు యూరప్ దేశాలు కూడా సిద్ధంగా ఉన్నాయి. చైనాపై ఆంక్షలకు దిగితే అది కుదేలవ్వక తప్పదు. మిగతా ప్రపంచం సంగతెలా ఉన్నా భారతదేశ పరిస్థితి మాత్రం ఆర్థికంగా అంతగా బాగోలేదు. కరోనా కంటే ముందే అనేక విధాలుగా మన ఆర్థికరంగం ఒడిదుడుకుల్లో ఉంది. కరోనాతో ఇప్పుడది తారాస్థాయికి చేరుకుంది. ఆదాయాలు పూర్తిగా పడిపోయాయి. రాష్ట్రాలు కోలుకునే పరిస్థితి ఇప్పట్లో కనిపించడం లేదు. అడుగు ముందుకు వేయలేని పరిస్థితుల్లో కేంద్రంపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రధాని మోడీ ఆర్థిక రంగాన్ని ఏ రకంగా గాడిలో పెడతార్నది ఇంతవరకు ఎవరికీ తెలియదు. జాతీయ రాజకీయాలపై ఆసక్తి చూపున్న తెలంగాణ సిఎం కెసిఆర్ ఈ సమయంలో తన చాణ్యక్యం ప్రదర్శించాలి. నిజానికి దేశానికి ఎలాంటి ఆర్థిక నమూనా అవసరమో కెసిఆర్ పదేపదే చెబుతూ వచ్చారు. నీళ్లు,నిధులు,నియామకాలతో తెలంగాణలో సాగునీటి రంగాన్ని ఉరకలెత్తిస్తున్నారు. తద్వారా వ్యవసాయరంగాన్ని కూడా పైకెత్తారు. దీంతో గతంలో ఎప్పుడూ లేనంతగా పంటలు పండుతున్నాయి. దేశంలో నదీజలాలు సద్వినియోగం కావడం లేదని సిఎం కెసిఆర్ పదేపదే చెబుతున్నారు. కరోనా దాడి నేపథ్యంలో లాక్‌డౌన్ కొనసాగుతున్న వేళ సిఎం కెసిఆర్ ఆర్థికరంగంపై దార్శనిక పత్రం రపొందించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ దేశానికి ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో..అది ఇప్పటికిప్పుడు దేశానికి ఎలా ఉపయోగపడుతుందన్నది అంచనా వేయగలగాలి. అది దేశంలోని ఇతర రాష్ట్రాల సిఎంలతో పోలిస్తే కెసిఆర్‌కు మాత్రమే సాధ్యం. కరోనా నియంత్రణ, లాక్‌డౌన్ పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినప్పుడు కూడా ఆర్థికంగా కార్యకలాపాలు చర్చకు వచ్చాయని అంటున్నారు. ప్రధానికి ఎవరికి వారు ఎప్పటిలాగానే చాలా సలహాలు ఇచ్చారు. ఇకపోతే కేరళ సిఎం పినరయ్ విజయన్ లాంటి వారు హాజరు కాలేదు. నిజానికి ఈ సమావేశంలోనే తదుపరి కార్యాచరణగా ఆర్థికరంగంపై చర్చించి ఉంటే బాగుండేదు. ప్రధాని మోడీ కూడా సిఎంలతో ఈ అంశంపై చర్చ చేయాల్సి ఉండేది. కానీ అలా జరగలేదు. ఆయా ప్రాంతాల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువ తక్కువలను బట్టి నిర్ణయాలు తీసుకుంటే చాలనీ, గ్రీన్‌జోన్లలో ఆర్థిక కార్యకలాపాలు ఆరంభించవచ్చునని కొందరు ప్రధానికి సూచించారని సమాచారం. రాష్ట్రాలకు ఆర్థిక ఉద్దీపనలు ఇవ్వాలని కూడా కొందరు కోరినట్లు తెలుస్తోంది. నిజానికి లాక్‌డౌన్ కారణంగా అన్ని రంగాలు స్తంభించాయి. కరోనా ప్రభావం రానున్న కొన్ని మాసాల్లో తీవ్రంగా ఉంటుంది. ప్రధాని స్పష్టంగా చెప్పక పోయినా, ఆయన మాటలను బట్టి, మే 3వతేదీ తరువాత లాక్‌డౌన్ ఎత్తివేత దశలవారీగా మాత్రమే ఉంటుందనీ, రెడ్‌జోన్ల రంగు మారేవరకూ అక్కడ కఠినమైన ఆంక్షల యధాతథంగా అమలు జరుగుతాయని అనుకోవాలి. అంటే ఇంతటితో ఈ వ్యవహారం ముగియలేదనే అనుకోవాలి. అలాంటప్పుడు ప్రజల్లో అసంతృప్తులు, అలజడులు చెలరేగా ప్రమాదం కూడా లేకపోలేదు. ఈ దశలో ప్రజలకు భరోసా కల్పించ గలగాలి. మళ్లీ వారికి ఉపాధి దక్కుతుందన్న నమ్మకం రావాలి. చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఊతం దక్కాలి. అప్పుడే ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇవన్నీ కూడా క్షేత్రస్థాయిలో బాగా తెలిసిన వ్యక్తి సిఎం కెసిఆర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. లాక్‌డౌన్ పొడిగించాల్సి వస్తే ఇప్పుడున్న పద్ధతిలోనే ముందుకు పోతే అది పూర్తిగా సాధ్యపడదు. ఆర్థికరంగానికి ప్రాధాన్యం ఇవ్వాల్సి అవసరం గుర్తించి ప్రణాళికలు రూపొందాలి. ఇప్పటికే సుదీర్ఘకాలం లాక్‌డౌన్‌లో ఉన్న దేశం తిరిగి ఆర్థిక కార్యకలాపాలకు మళ్లీ ఊతం ఇవ్వాలి. లాక్‌డౌన్ గడువు ముగియగానే కేంద్రం కనీసం గ్రీన్‌జోన్ల వరకైనా కార్యకలాపాలకు వెసులుబాటు ఇచ్చే అవకాశాలున్నాయి. అయితే ఇవన్నీ యధావిధిగా జరిగేవే. వీటితో నష్టపోయిన ప్రజలకు భరోసా దక్కదు. ఇప్పటికే కోట్లాదిమంది అప్పుల్లో కూరుకుపోయారు. ఉద్యోగాలు పోయాయి. వారికి బతుకు భరోసా ఇచ్చేలా ఆర్థిక కార్యకలాపాలు, నిర్ణయాలు ఉండాలి. ఏ నిర్ణయమైనా ఆయా రాష్ట్రాలు ధైర్యంగా తీసుకోవాల్సిందే. వివిధ రాష్ట్రాల్లో ఆర్థిక బలోపేతానికి పరిస్థితులు వేరుగా ఉంటాయి. కరోనా కాలంలో ఆదాయం బాగా పడిపోయి, కరోనా వ్యాప్తి నిరోధానికి ఖర్చు ఎక్కువ చేస్తున్న రాష్ట్రాలుకు ఆర్థికంగా కుదేలయ్యాయి. ఆదాయాన్ని పూర్తిగా కోల్పోయాయి. ఈ విషయాన్ని సిఎం కెసిఆర్ పదేపదే చెబుతూనే ఉన్నారు. హెలికాప్టర్ ఆర్థిక విదానం అంటూ తెరపైకి తెచ్చారు. ఈ దృష్ట్యా సిఎం కెసిఆర్ మాత్రమే ఆర్థిక పరిస్థితిని బాగా అంచనా వేయగలిగిన సత్తా ఉన్న నేత. అందువల్ల ఆర్థికంగా దేశానికి ఎలాంటి మోడల్ అవసరమో రచించే శక్తి సామర్థ్యాలు కూడా ఉన్నాయి. అలా చేస్తే ఇతర రాష్ట్రాల సిఎంలు కూడా వెన్నంటి ఉంటారు. ఈ నమూనా ఆమోగయోగ్యంగా ఉంటే కేంద్రంపై ఒత్తిడి తీసుకుని వచ్చే అవకాశాలు ఉంటాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అపార్థాలు, అనుమానాలకు అవకాశం ఉన్న ఈ తరుణంలో ప్రధాని నేతృత్వంలో ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో ఒక అత్యున్నతస్థాయి సంఘం ఏర్పడటం ఉపకరిస్తుందని నిపుణులు కూడా సూచిస్తున్నారు. దీనిద్వారానే అన్ని వ్యవహారాలు నడిపిన పక్షంలో, రాష్ట్రాల మధ్య సహకారం, వాటి అవసరాలను తీర్చడం సులభమన్న భావనా ఉంది. ఇలాంటి అత్యున్నతస్థాయి సంఘం ద్వారా కార్యకాలాపాలు చేపడితే దేశం కోసం రాజకీయాలను దూరం పెట్టవచ్చు. మే 3 తరువాతి దశకు సంబంధించి కేంద్రం ఇచ్చే వెసులుబాట్లు కొత్తసమస్యలు తెచ్చిపెట్టకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఆర్థిక కార్యకలాపాల గురించి ఒకపక్క చర్చిస్తూనే, కరోనా కేసుల విజృంభణ పైనా దృష్టి సారించాలి. ఇవన్నీ కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ముందుకు తీసుకుని వెళ్లాల్సి ఉంటుంది. ఈ దశలో దేశహితం కోరి సిఎం కెసిఆర్ ఆర్థిక దార్శనిక పత్రానికి ముందుకు వస్తే మంచిది. అది దేశానికి ఎంతగానో ఉపయుక్తం కానుంది.

ప్రపంచ వ్యాప్తంగా 30లక్షల కరోనా కేసులు

10 లక్షల వరకూ అమెరికాలోనే నమోదు

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి వల్ల నానాటికి పాజిటివ్ కేసులు ప్రపంచమంతా నమోదు అవుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు ప్రపంచ దేశాలనుండి 30 లక్షల వరకు కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఇందులో మూడో వంతు అనగా 10 లక్షల వరకూ అమెరికా నుండే నమోదు కావడం గమనార్హం. అమెరికాలో ఇప్పటివరకు 9,64,937 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. కాగా 54841 మంది మృతి చెందారు. ప్రపంచ దేశాలలో 2.07 లక్షల మరణాలు నమోదు కాగా ఇందులో మూడో వంతు మరణాలు అమెరికా నుండి నమోదయ్యాయి. అమెరికాలో నమోదైన మరణాలలో ఎక్కువ శాతం న్యూయార్క్, న్యూజెర్సీలోనే నమోదు కావడం విశేషం. అమెరికాలో 28 వేల మంది మృత్యువాత పడగా న్యూయార్క్, న్యూజెర్సీ లోనే నాలుగు లక్షల మంది చనిపోయారు. అయితే ట్రంపు మాత్రం అమెరికాలో వాణిజ్య కార్యకలాపాలన్నీ తిరిగి ప్రారంభించడానికి ఉత్సాహంగా ఉన్నాడు. అయితే రిపబ్లికన్ పార్టీ అధికారంలో ఉన్నందున జార్జియా, ఓక్లహామా, అలస్కా వంటి ప్రాంతాలలో ఆంక్షలను కదలిస్తున్నట్లు పార్టీ అధ్యక్షుడు ప్రకటించారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న న్యూయార్క్, మిచిగాన్ రాష్ట్రాలలో మే 3 వ వారం వరకు ఆంక్షలను యధాతథం చేస్తున్నట్లు రాష్ట్రాల గవర్నర్లు పేర్కొన్నారు. అమెరికాలో నోవెల్ కరోనా వైరస్ పాజిటివ్ కేసుల సంఖ్య పది లక్షలు దాటింది. అమెరికాలో ఎక్కువ ప్రభావానికి గురైన రాష్ట్రాల్లో పెన్‌సిల్వేనియా, ఇలియనాస్, మిచిగన్, జార్జియా, ఎ÷-లోరిడా, లూసియానా, టెక్సాస్, కాలిఫోర్నియా కూడా ఉన్నాయి. అయితే ఎక్కువ శాతం ఈశాన్య రాష్ట్రాల్లోనే వైరస్ కేసులు అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ఇక వైరస్ వల్ల మరణించిన వారి సంఖ్య 56 వేల 715గా నిలిచింది. సుమారు లక్షా 20 వేల మంది వైరస్ నుంచి కోలుకున్నారు.

కరోనావైరస్‌వ్యాప్తి నేపథ్యంలో రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసులపై రూపొందించిన

వీడియో సిడిని ఆవిష్కరించిన పోలీస్ కమీషనర్

కరీంనగర్, ఏప్రిల్ 28(నేటినిజం ప్రతినిధి):కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కరోనా వైరస్‌వ్యాప్తి నేపథ్యంలో పోలీసులు తమప్రాణాలను సైతం లెక్కచేయకుండా రేయింబవళ్ళువిధినిర్వాహణను కొనసాగిస్తున్న తీరుపై పోలీసుకళాబృందం పోలీసులు రూపొందించిన వీడియో సిడిని మంగళవారం నాడు పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆలపించారు.

కరోనా వైరస్‌వ్యాప్తి నేపథ్యంలో పోలీసులు అసాంఘీకశక్తులతో అలుపెరుగని పోరుసల్పి వీరమరణం పొందిన పోలీసుల ఆశయాల సాధనలో భాగంగా వారిసేవలను స్ఫూర్తిగా తీసుకుంటూ రేయింబవళ్ళు శ్రమిస్తున్న తీరుతోపాటు టెక్నాలజీ వినియోగంతో లాక్‌డౌన్, కర్ఫ్యూలను పగడ్బందీ అమలుచేస్తున్న చర్యలను వివరించడంతోపాటు ఈ పాటలో వివిధ రకాల ఫోటో,వీడియో దృశ్యాలను చూపించారు. కరీంనగర్‌కు చెందిన కెబి శర్మ ఈపాటకు సంగీతాన్ని సమకూర్చగా, వంగల శ్రీధర్ ఎడిటింగ్ చేశారు. పోలీసుల సేవలను కళ్ళకుకట్టినట్లు రూపొందించడం, పోలీసుల సేవలను వివిధ కోణాల్లో గుర్తించి వివరిస్తూ ప్రజలముందుకు తీసుకవచ్చిన పోలీసు కళాబృందం ఇంఛార్జి రామంచ తిరుపతిని అభినందించడంతోపాటు, మ్యూజిక్‌ను అందించిన శ్రీధర్, ఎడిటింగ్ నిర్వాహణ చేపట్టిన వంగళ శ్రీధర్‌లను పోలీస్‌కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్(ల ాఅండ్‌ఆర్డర్), జి చంద్ర్‌మోహన్(పరి పాలన), ఎస్‌బిఐ ఇంద్రసే నారెడ్డి, ఆర్‌ఐలు జానీమియా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికుల శిభిరాలను సందర్శించిన పోలీస్ కమీషనర్

లాక్‌డౌన్ నేపధ్యంలో పనులు కరువై ఇతరరాష్ట్రాల నుండి వలసవచ్చిన కార్మికులు తమగ్రామాలకు వెళ్ళేందుకు కాలినడకన వెలుతుండగా గుర్తించి వివిధ శిభిరాలకు తరలిస్తున్నారు. ఈ నేపధ్యంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి మంగళవారంనాడు కమీషనరేట్ వ్యాప్తంగా ఆయా శిభిరాలలో వలసకార్మికుల సమస్యలు వారికి అందుతున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. భగభగమండుతున్న ఈవడగాలుల సందర్భంలో కాలినడక కొనసాగిస్తే పరిణమించే ప్రమాదాలను తెలిపారు.

కరోనా టెస్టులతో పాజిటివ్‌లు

బయటపడుతున్న నెగెటివ్ సంబంధాలు
మధ్యప్రదేశ్‌లో విస్తుగొలిపే విషయాలు వెల్లడి

భోపాల్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడికి అధికారులు తీసుకుంటున్న చర్యలు కొంత మందికి కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. కరోనా పాజిటివ్ అని తెలియగానే.. పేషెంట్‌తో పాటు ప్రైమరీతోపాటు సెకండరీ కాంటాక్ట్ అయిన వారందరినీ అధికారులు గుర్తించి బయటకు తీస్తున్నారు. దీంతో కరోనా లక్షణాలు ఉన్న వ్యక్తి ఎవరెవరినీ ఎప్పుడెప్పుడు కలిశాడనే విషయాలన్నీ కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఇక కరోనా సోకిందని నిర్ధారణ అయితే చాలు... ఆ వ్యక్తి సంబంధించిన అన్ని రకాల డేటాను పోలీసులు బయటకు తీస్తున్నారు. దీంతో తప్పుడు పనులు చేసే వారికి ఇబ్బందులు తప్పడంలేదు. అంతేగాకుండా అక్రమ సంబంధాలు కూడా వెలుగు చూస్తున్నాయి. ఇటీవల భోపాల్‌కు చెందిన ఓ అమ్మాయికి కరోనా పాజిటివ్ అని తేలింది. అయితే ఆ అమ్మాయికి బాయ్ ఫ్రెండ్ ఉన్న విషయం ఇంట్లోవాళ్లకు తెలియదు. పోలీసులు ఆ అమ్మాయి కాంటాక్ట్ లిస్టు తీయడంతో బాయ్ ఫ్రెండ్ విషయం బయటపడింది. బాయ్ ఫ్రెండ్‌ను తీసుకొచ్చి టెస్టులు చేయగా కరోనా పాజిటివ్‌గా తేలింది. ఈ చైన్ ఇంతటితో ఆగలేదు. బాయ్ ఫ్రెండ్ కాంటాక్ట్ లిస్ట్ చెక్ చేస్తే అతడు మరో అమ్మాయితో లవ్ ఎఫైర్ నడుపుతున్నట్లు తేలింది. ఆమెను తీసుకొచ్చి పరీక్షిస్తే... ఆమెకు కూడా పాజిటివ్ అని తేలింది. అయితే ఊహించని రీతిలో మొదటి అమ్మాయి ద్వారా మరో అబ్బాయికి కూడా కరోనా సోకింది. దీంతో ఆ అమ్మాయి ఇద్దరి అబ్బాయిలతో లవ్ ఎఫైర్ నడుపుతున్న విషయం బయటపడింది. ఇక మరో విచిత్రమైన కేసు కూడా ఇటీవల వెలుగులోకి వచ్చింది. ప్రతీ రోజు ఆఫీస్‌కు వెళ్తున్న వ్యక్తికి కరోనా సో కింది. అలాగని కొలీగ్స్‌తోపాటు ఇంటి చుట్టుపక్కల వారికి ఎవరికీ కరోనా లేదు. దీనిపై ఆరా తీయగా.. ఈ వ్యక్తి ఆఫీస్ ముగిసిన వెంటనే సెకండ్ సెటప్ వద్దకు వెళ్తున్నట

పారిశుద్ధ్య కార్మికులకు శేఖర్ కమ్ముల అండ

నిత్యం మజ్జిగ అందించేందుకు వితరణ

మంత్రి తలసానితో కలసి ప్రారంభం

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా విపత్కర కాలంలో పారిశుద్ధ్య కార్మికులు ఈ ఎండలలో తమ విధులను నిర్వర్తిస్తూ సమాజానికి సేవలందిస్తున్నారు. వారికి కృతజ్ఞత చెబుతూ ఒక నెల రోజుల పాటు వెయ్యిమంది సిబ్బందికి పాలు, మజ్జిగ అందించేందుకు దర్శకుడు శేఖర్ కమ్ముల ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసీ ఆధికారులతో ప్రారంభించారు. ప్రతి రోజూ తమ ఎరియాలో తిరిగే వారిని చూస్తే వారందరూ మన ఆరోగ్యం కోసం కష్టపడుతున్నారు. వారి ఆరోగ్యం కోసం మనం ఏదైనా చేస్తే బాగుం టుందనే ఆలోచన తో ఈ కార్యక్రమాన్ని రూపొందించాం అని అన్నారు.

నార్త్ జోన్ పరిధిలో పనిచేసే వెయ్యిమంది పారిశుద్ధ్య కార్మికులకు నెల రోజుల పాటు ఈ చలువ చేసే పానీయాలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పంపిణీ కార్యక్రవ మాన్ని జి హెచ్ ఎమ్ సి నే నిర్వహిస్తుంది. వారే తమ సిబ్బందికి ప్రతిరోజూ ఈ పానీయాలు అందేలా చూసుకుంటారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడతూ.. 'పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి చేస్తున్న సేవలు అమోఘం. వారి ఆరోగ్యం గురించి ఆలోచించి దర్శకులు శేఖర్ కమ్ముల తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. ఈ రోజు కరోనా నివారణకు స్వీయ నియంత్రణ తప్ప మరో మందు లేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు చాలామంది ఇళ్ళు కదలడం లేదు. కానీ కొంతమంది లో ఇంకా మార్పురావాలి. బయటకు అనవసరంగా వచ్చి వ్యాధి వ్యాప్తికి కారణం అవుతున్నారు. వారిని నేను అభ్యర్థిస్తున్నాను. శేఖర్ కమ్ముల వంటి దర్శకులు సమాజానికి సేవలందిస్తున్న వర్కర్స్ పట్ల చూపుతున్న ప్రేమకు ధన్యావాదాలని అన్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ ప్రతి రోజూ పారిశుద్ధ్య కార్మికులని చూస్తుంటాను. వారు ఎండలో కష్టపడుతూ ఉంటారు. వారికి థ్యాంక్స్ చెప్పాలనే ఆలోచనతో ఒక వెయ్యి మందికి నెల రోజుల పాటు పాలు, మజ్జిగ అమిగోస్ సంస్థనుండి అందివ్వాలని నిర్ణయించుకున్నాం. వాటిని మేము పంచడం కంటే వారి సిబ్బంది ద్వారానే అందించగలిగితే వారికి మరింత గౌరవం ఇచ్చినవారమవుతాం.. అని ఈ పంపిణిని జీహెచ్ఎంసీ వారికే అప్పగించాం. ఈ ప్రోగ్రాంతో మరికొంత మంది వారికి సహాయంగా నిలుస్తారని ఆశిస్తున్నాను. పారిశుద్ధ్య కార్మికులంటే నా దృష్టిలో దేవుళ్ళతో సమానం. వారికి చేసేది కేవలం కృతజ్ఞతతోనే. ఇప్పుడు మనిషికి మనిషి తోడుండాల్సిన సమయం అని అన్నారు.

కరోనాపై ప్రజల్లో భరోసా కల్పిస్తున్న జగన్

విమర్శలతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్న బాబు

చంద్రబాబు నీచరాజకీయాలు మానుకోవాలన్న మంత్రి అనిల్

అమరావతి,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కరోనా బాధితుల్లో ధైర్యాన్ని నింపుతున్నారని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి అనిల్ కుమార్ అన్నారు. చంద్రబాబు మంచి చేయక పోయినా పర్లేదు కానీ ప్రజలను భయపెట్టొద్దన్నారు. అయితే చంద్రబాబు ఊరికే ఉండకుండా ప్రజల్లో గందరగోళం చెలరేగేలా చేస్తున్నారని ప్రతిపక్షనేత చంద్రబాబుపై మంత్రి అనిల్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కరోనా క్లిష్ట సమయంలో చంద్రబాబు నీచ, నికృష్ట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఆయనలాంటి ప్రతిపక్షనేత ఉండటం దురదృష్టకరం అన్నారు. కరోనా కట్టడి చర్యల్లో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ మెరుగ్గా ఉందన్నారు. దేశంలో కరోనా పరీక్షలు చేస్తున్న రాష్ట్రాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని మంత్రి తెలిపారు. మొత్తం టెస్టుల్లో దేశవ్యాప్తంగా 4.5 కేసులు నమోదవుతోంటే.. ఏపీలో అతి తక్కువగా 1.5 శాతం కరోనా కేసులు నమోదవుతున్నాయని మంత్రి వెల్లడించారు. కర్నూలు ఎంపీ ఇంట్లో నలుగురు డాక్టర్లకు పాజిటివ్ వస్తే చంద్రబాబు హేళన చేస్తున్నారు. వారు డాక్టర్లు, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నారు. అటువంటి వారిని అభినందించాలి. వారిని కించ పరచడం సరికాదు. చంద్రబాబు మౌత్ పీస్ కన్నా లక్ష్మీనారాయణ అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు. ర్యాపిడ్ టెస్టు కిట్లపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చిన తరువాత కూడా విమర్శలు చేయడంలో అర్థం లేదు. మా ప్రభుత్వం కరోనా కేసులు దాస్తోందని యనమల రామకృష్ణుడు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారు.

కెసిఆర్‌ది పోరాటాల చరిత్ర

తెలంగాణ దిశ మార్చిన మహానేత

రైతులకు ఇక్కట్లు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

జిల్లా పర్యటనలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు

వరంగల్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): టిఆర్ఎస్ పార్టీది,కెసిఆర్‌ది పోరాటాల, త్యాగాల చరిత్ర అని, వెన్నుదన్నుగా నిలిచి, పార్టీ పోరాటాల్లో సైనికుల్లా పార్టీ శ్రేణులు, అనేక మంది ప్రజలు స్వచ్ఛందంగా పని చేశారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి 20వ వార్షికోత్సవాన్నిపుస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి, వరంగల్

అర్బన్ జిల్లా హన్మకొండ, జనగామ జిల్లా పాలకుర్తి, వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ తదితర ప్రాంతాల్లో కరోనా నేపథ్యంలో సామాజిక దూరాన్ని పాటిస్తూ, నిరాడంబరంగా జరిగిన కార్యక్రమాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. అమర వీరులకు, ఆచార్య జయశంకర్ కు నివాళులర్పించిన మంత్రి ఆయా చోట్ల పార్టీ శ్రేణులనుద్దేశించి మాట్లాడారు. ఎన్నో త్యాగాలు, మరెన్నో అవమానాలను భరిస్తూ కెసిఆర్ ఎన్నో విజయాలను ముద్దాడారన్నారు. తెలంగాణ కోసం నాడు తెలంగాణ వచ్చుడో...కెసిఆర్ చచ్చుడో... అంటూ నిరాహార దీక్ష చేసి, తెలంగాణ కోసం కెసిఆర్, తన ప్రాణాలను పణంగా పెట్టారని ఎర్రబెల్లి గుర్తు చేశారు. కేవలం రాజకీయ పక్రియ ద్వారానే తెలంగాణ తేగలమని చెప్పి, తెచ్చి నిరూపించిన మహా నేత కెసిఆర్ అని కొనియాడారు. ఆ రోజుల్లో కెసిఆర్ అంటే ప్రభుత్వంలోని, ఇతర పార్టీలకు వెన్నులో వణుకు ఉండేదని, ఆ భయంతోనే దేవాదుల ప్రాజెక్టుకు పునాదులు పడి, ఆ ప్రాజెక్టు నేడు నీటిని అందిస్తున్నదని గుర్తు చేశారు. సాగునీటి కోసం ఇక్కడ కెసిఆర్ దీక్షకు పూనుకుంటాండు అంటే చాలు.. వెంటనే అక్కడకు వెళ్ళి శంకుస్థాపనులు చేసేవాళ్ళమని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ తెచ్చిన కెసిఆర్, ఈ నేలను సస్యశ్యామలం చేయడానికి పూనుకున్నారని, అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తవుతున్నదని, ఆ కారణంగా రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల మేరకు వరి ధాన్యం దిగుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. కరోనా వైరస్ వచ్చిన తరుణంలో కెసిఆర్, రైతుల పంటలు మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేలా రూ.30వేల కోట్లను కేటాయించారని వివరించారు. రైతులు సంయమనంతో ఉండాలని, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. పాలకుర్తిలో పారిశుద్ధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు, పూజారులు, ఇమామ్‌లు, పాస్టర్లకు కలిపి మొత్తం 944 మంది ఉండగా, వాళ్ళందరికీ ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందించారు. నెక్కొండలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పర్వతగిరిలో మహిళలకు మాస్కులు పంపిణీ చేశారు. హన్మకొండలో ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, నెక్కొండలో పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులను మంత్రి సన్మానించారు. పర్వతగిరిలో జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, హన్మకొండలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, పాలకుర్తి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నెక్కొండలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇతర నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీల నేతలు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై కలెక్టర్‌తో మాట్లాడిని మంత్రి

రైతులు నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అలాగే అధికారులు రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. రైతులకు నాణ్యతలపై అవగాహన కల్పించాలి. చైతన్యం చేయాలి అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పర్వతగిరిలో కొందరు రైతులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటికి వెళ్ళారు. తమ ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయడంలేదని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంటనే వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ హరితతో మాట్లాడారు. రైతుల ఫిర్యాదును ఆమె దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో రైతులు తూర్పాలా పట్టడానికి ఇష్టపడటం లేదని, తాలు రావడంతో వాళ్ళకి నచ్చ చెబుతున్నామని కలెక్టర్ మంత్రికి చెప్పారు. దీంతో మంత్రి అటు రైతులు, ఇటు కలెక్టర్‌తో మాట్లాడారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, అయితే రైతులు నష్టపోకుండా, ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆదేశించారు. పాలకుర్తి రైతు సేవా సహకార సంఘం కొనుగోలు

కేంద్రం వద్ద మంత్రి ఎర్రబెల్లి ఆగారు. అక్కడ జరుగుతున్న కొనుగోళ్ళను పరిశీలించారు. మూడు నాలుగు రోజుల క్రితం గాలి వానకు నష్టాలు జరిగాయా అని అడిగారు. లేవన్న రైతులతో మంత్రి మాట్లాడుతూ, కొనుగోళ్ళు సాఫీగా సాగేలా సహకరించాలని సూచించారు. కరోనా కట్టడి అయ్యేదాకా సామాజిక దూరాన్ని పాటించాలని చెప్పారు. అధికారులు ఏవైనా ఇబ్బదుల సృష్టిస్తే, తమ దృష్టికి తేవాలని చెప్పారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అన్నారం గ్రామంలో తనకు ఎదురైన రైతులతో మంత్రి మాట్లాడారు. అధికారులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. ధాన్యం ఒకేసారి కొనుగోలు సాధ్యం కాదని, రైతులు ఓపిక పడితే, వారి మొత్తం ధాన్యంలోని ఆఖరు గింజ వరకు కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు మంత్రి భరోసా ఇచ్చారు.

ప్రారంభానికి సిద్ధమైన కొహెడ పండ్ల మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 28: కొహెడలో పండ్ల మార్కెట్‌ను మూడు రోజుల్లో ప్రారంభిస్తామని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. పండ్లమార్కెట్ పనులను విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. మార్కెట్ ఏర్పాటు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి మార్కెట్ వరకు వెంటనే లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాల్లో మామిడి పంటను సాగుచేశారని, ఇప్పటికే అనధికారికంగా మామిడి రాక మొదలయ్యిందని వెల్లడించారు. రైతులు, ఏజెంట్లు, సహాయకుల కోసం క్యాంటిన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్కెట్‌లో సీసీ కెమెరాలు, ప్రాథమిక చికిత్స కేంద్రం, అగ్నిమాపక కేంద్రం, పార్కింగ్ మొదలైన సౌకర్యాలు సిద్ధమయ్యాయని, తాగునీటి కోసం రెండు వేల లీటర్ల ట్యాంకులను 20 ఏర్పాటు చేస్తామన్నారు. మార్కెట్ ఏంజెట్లు, సహాయకులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కరోనా నేపథ్యంలో రైతులు, ఏజెంట్లు భౌతిక దూరం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్, ఇబ్రహింపట్నం ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రాంనర్సింహ గౌడ్ పాల్గొన్నారు.

కరోనా రహిత జిల్లాగా ములుగు!

ములుగు, ఏప్రిల్ 28: ప్రస్తుతం జిల్లాలో కరోనా కేసులు లేవని, ఇది ఇలాగే కొనసాగాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అధికారులకు సూచించారు. కరోనా కట్టడికి ములుగు జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తున్నదని ప్రశంసించారు. జిల్లాలో ఇప్పటివరకు రెండు కరోనా కేసులు మాత్రమే వచ్చాయని, వారుకూడా పూర్తి కోలుకుని డిశ్చార్జీ అయ్యారని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు కరోనా పరీక్షల నిర్వహించగా నెగెటివ్ వచ్చిందని, ఇది ఇలాగే కొనసాగాలని అధికారులకు సూచించారు. లాక్‌డౌన్ వల్ల పంట కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకూడా చూడాలని, గ్రామాల్లో ధాన్యం కొనుగోళు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు పండించిన ప్రతి గింజా కొటామని చెప్పారు. ములుగు, పల్సల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు.

లాక్‌డౌన్ ఉపాధి కోల్పోయిన వలస కూలీలకు షెల్టర్ ఏర్పాటు చేశామని, వారికి అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ సూచన మేరకు రాష్ట్రంలో ఎవ్వరూ పస్తులు ఉండకుండా రేషన్ బియ్యం, నిత్యావసరాలు, డబ్బులకు పంపిణీ చేశామన్నారు.

ములుగు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సత్యవతి రాథోడ్. చిత్రంలో ఎంపి మాలోత్ కవిత కూడా ఉన్నారు.

82360 మందికి అన్నదానం చేసిన పాప్ సింగర్ స్మిత

హైదరాబాద్, ఏప్రిల్ 28: ప్రస్తుత కరోనా సంక్షోభ సమయంలో నిత్యావసరాల కోసం ఇబ్బందులు పడుతున్న పేదలకు ఆపన్న హస్తం అందిస్తున్నారు తెలుగు పాప్ సింగర్ స్మిత. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ బృందం సహకారంతో ఆమె ఇప్పటి వరకూ 82,360 మందికి అన్నదానం చేశారు. ఈ విషయాన్ని ఆమె తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా వెల్లడి చేశారు. 'సైబరాబాద్ సీపీ సజ్జనార్ సర్..మిమ్మల్ని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది. గత 30 రోజులుగా మీ బృందంతో కలిసి పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. మీ టీమ్ ద్వారా ఇప్పటి వరకూ 82360 మందికి భోజనం పెట్టాం. ఇప్పుడు మీ సూచన మేరకు నిత్యావసరాలను అందించే పని ప్రారంభిస్తున్నాం. ఈ సంక్షోభ కాలంలో నాకు సాధ్యమైనంతలో సాయం చేస్తానని ప్రామిస్ చేస్తున్నాను' అని స్మిత ట్వీట్ చేశారు.

భౌతికి దూరమే కరోనాకు మందు

లాక్‌డౌన్ పాటించడం మినహా గత్యంతరం లేదు

ప్రముఖ వైద్యులు ప్రమోద్,సుబ్బారెడ్డిల వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తిని తగ్గించాలంటే లాక్‌డౌన్ తప్పని సరి అని గాంధీ హాస్పిటల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. వ్యాధి తీవ్రతను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రకటించిన లాక్‌డౌన్‌ను ప్రజలు తప్పని సరిగా పాటించాలన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం కరోనావైరస్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డాక్టర్ ప్రమోద్ కుమార్ అపోలో హాస్పిటల్ క్రిటికల్‌కేర్ హెచ్ఓడి డాక్టర్ సుబ్బారెడ్డితో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ లాక్‌డౌన్‌తోనే కరోనా చైన్‌ను బ్రేక్ చేయవచ్చన్నారు. 85శాతం మంది ప్రజలకు మైల్డ్ లక్షణాలతో తగ్గిపోతుందన్నారు.

÷ఎఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భౌతిక దూరాన్ని పాటించాలన్నారు. జలుబు, దగ్గు, శ్వాస సంబంధ సమస్యలు వస్తే వెంటనే వైద్యుల సలహాలను తీసుకొని సెల్ఫ్ క్వారంటైన్ చేసుకోవాలని అన్నారు. మాస్కులను వాడుతూ చేతులను సబ్బుతో విధిగా కనీసం 20 సెకన్లపాటు శుభ్రం చేసుకోవలని అన్నారు. అపోలో హాస్పిటల్ క్రిటికల్‌కేర్ హచ్ఓడి డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ లాక్‌డౌన్ సమయంలో వీలయినంత వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వయసు పై బడిన వారు లాక్‌డౌన్ సమయంలో ఇంట్లోనే మొబిలిటీ ఉండేలా చూసుకుంటూ సమతుల్యఆహారం తీసుకోవాలన్నారు. అలాగే సరిపడ సమయం నిద్రపోవాలన్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు మాస్కులను తప్పకుండా వాడాలన్నారు. ఈసమావేశంలో పౌరసంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే, ఇన్‌చార్జి సిఇఇ విజయభాస్కర్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

మానవతాహృదయంతో స్పందించిన పోలీసులు

ఉపాధికోల్పోయిన దినసరి కూలీలు,కడుబీద కుటుంబాలకు నిత్యావసరవస్తువులు,కూరగాయల పంపిణీ

కరీంనగర్, ఏప్రిల్ 28(నేటినిజం ప్రతినిది):కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కమీషనరేట్‌వ్యాప్తంగా వివిధ పోలీస్‌స్టేషన్లకు చెందిన పోలీసులు దినసరికూలీలు, బీదకుంటుంబాలకు చెందిన వారికి సోమవారం నాడు కూరగాయలు ఇతర నిత్యావసర వస్తువులపు పంపిణి చేశారు.

సైదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గణపూర్ తండాకు చెందిన 10మంది కుటుంబాలకు బియ్యం,పప్పులు,నూనె,ఉప్పు,ఉల్లిగడ్డలను అందజేశారు. సైదాపూర్ ఎస్ఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా గణపూర్ తండాకు చెందిన వారు తాము నాటుసారా తయారి, విక్రయాలు చేపట్టబోమని ప్రమాణం చేశారు.

తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోని ఎల్‌యండి పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రైని ఐపిఎస్ అధికారిణి నిటికపంత్ ఆధ్వర్యంలో పోలీసులు బీదకుంటుంబాలకు, నిత్యావసరవస్తువులు,కూరగాయలు,బియ్యం పంపిణిచేశారు.

గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో హన్మాజిపల్లి, జంగపల్లి, మైలారం, గన్నేరువరం ప్రాంతాలకు చెందిన 50మంది ఆటోయూనియన్ సభ్యులు 50మందికి నిత్యావసరవస్తువులు,కూరగాయలు,కోడిగుడ్లు పంపిణిచేశారు. యువజనసంఘం నాయకుడు తోట కరుణాకర్ సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైలారం గ్రామానికి చెందిన మరో 10కుటుంబాలకు పైనపేర్కొన్న సరుకులను పంపిణి చేశారు.

తిమ్మాపూర్ సిఐ టి మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు మహాత్మానగర్‌లో 26కుటుంబాలు, లక్ష్మిదేవిపల్లిలో 37కుటుంబాలు, అల్గునూరులోని చేపలకాలనీలో చర్చ్‌నకు చెందిన 17మంది ఫాస్టర్లకు నిత్యావసరవస్తువులు, కూరగాయలు,కోడిగుడ్లను అందజేశారు.

కరీంనగర్‌లోని త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ విజ్ఞాన్‌రావు ఆధ్వర్యంలో సుభాష్‌నగర్‌కు చెందిన 75కుటుంబాలు, ఖాన్‌పురాకు చెందిన 55 కుటుంబాలకు నిత్యావసరవస్తువులు,కూరగాయలు,ఇతర సరుకులను పంపిణి చేశారు.

కమీషనరేట్‌వ్యాప్తంగా పోలీసులు మానవతాహృదయంతో స్పందించి ఉపాధికోల్పోయిన దినసరికూలీలు, కడుబీదకుంటుంబాలకు చెందినవారికి నిత్యావసర వస్తులు, కూరగాయలు, ఇతర పౌష్టిక ఆహారపదార్థాలను అందించిన పోలీసులను పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు. కమీషనరేట్ పరిధిలోని ఇతర అధికారులుకూడా స్పందించి ఉపాధికోల్పోయిన బీదకుటుంబాలకు నిత్యావసరవస్తువులు,కూరగాయలు అందజేసేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు

కరోనా వైరస్‌వ్యాప్తి నియంత్రణ చర్యల్లో

వినూత్నరీతిలో అత్యాధునిక సాంకేతికపరికరాల వినియోగం

నిన్నటి వరకు ధర్మల్‌స్కానర్లతో స్క్రీనింగ్ టెస్ట్‌లు తాజాగా పల్స్‌ఆక్సీమీటర్ల వినియోగం

కరీంనగర్, ఏప్రిల్ 28(నేటినిజం ప్రతినిది):కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణ చర్యల్లో భాగంగా వినూత్నరీతిలో ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగంతో ముందుకుసాగుతున్నారు. వైరస్‌వ్యాప్తి నియంత్రణ చర్యల్లో భాగంగా అదనంగా థర్మల్‌స్కానర్లతో స్క్రీనింగ్‌టెస్ట్‌లను కొనసాగిస్తున్న పోలీసులు తాజాగా వైద్య,ఆరోగ్యశాఖ అధికారుల సహకారంతో సోమవారం నాడు పల్స్ ఆక్సీమీటర్ల వినియోగాన్ని ప్రారంభించారు.

ఇప్పటివరకు లాక్‌డౌన్, కర్ఫ్యూలను పగడ్బందీగా నిర్వహిస్తూనే మరోపక్క థర్మల్‌స్కానర్లతో స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించిన పోలీసులు తాజాగా పల్స్‌ఆక్సీమీటర్లను వినియోగిస్తున్నారు. థర్మల్‌స్కానర్లద్వారా వ్యక్తి ఉష్ణోగ్రతను పరిశీలించడం, ఏవైనా లక్షణాలు కలిగిఉన్నట్లైతే ఆసుపత్రులకు తరలించిన పోలీసులు కమీషనరేట్ వ్యాప్తంగా ఈ పల్స్‌ఆక్సీమీటర్లను వినియోగిస్తూ తమకు వివిధ ప్రాంతాలలో, వాహనాల సందర్భంగా తటస్థపడిన ప్రజలకు గుండెచప్పుడు(హార్ట్‌బీట్), పల్స్‌రేట్‌ను గుర్తించేందుకు ఈ ఆక్సీమీటర్లను వినియోగిస్తున్నారు. సోమవారం నాడు ఇందిరాఛౌక్‌వద్ద ఈకార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి, వైద్య,ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. కరోనా వైరస్‌వ్యాప్తి నియంత్రణ చర్యల్లో తాము లాక్‌డౌన్,కర్ఫ్యూ విధులకు మాత్రమే పరిమితంకాదు ఇతరశాఖలకు చెందిన అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ తమవంతుపాత్రను చురుకుగా పోషిస్తామంటూ నిరూపిస్తున్నారు.

బందోబస్తులో ఉన్న పోలీసులకు బిస్కెట్ల పంపిణి

లాక్‌డౌన్,కర్ఫ్యూల సందర్భంగా రేయింబవళ్ళు అలుపెరుగకుండా విధులను నిర్వహిస్తున్న పోలీసులకు వివిధ రకాలకు చెందిన బిస్కెట్లను పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అందజేశారు. బందోబస్తు విధుల్లో ఉన్న వివిధ విభాగాలకు చెందిన అన్నిస్థాయిలకు చెందిన 600మంది పోలీసులకు ఈ బిస్కెట్లను అందజేయనున్నామని చెప్పారు. సోమవారం నాడు కరీంనగర్‌లోని వివిధ ప్రాంతాల్లో విధులను నిర్వహిస్తున్న పోలీసులకు పోలీస్‌కమీషనర్ స్వయంగా ఆయా ప్రదేశాలకు వెళ్ళి బిస్కెట్లను అందజేశారు. దాదాపు 20వేల రూపాయల విలువచేసే వివిధ రకాల బిస్కెట్లను పోలీసులకు అందజేసేందుకు ముందుకువచ్చిన కిరాణం దుకాణాల వ్యాపారులను పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు.

చైనా కిట్లను వాపస్ పంపండి

వాటిలో నాణ్యత డొల్లగా ఉంది

ర్యాపిడ్ టెస్ట్ కిట్లను ఇక నుంచీ వాడరాదు

ఒక్కరోజే 1396 కరోనా పాజిటివ్ కేసులు

కరోనాతో ఇప్పటివరకూ 872 మంది మృతి

కమ్యూనిటీ వ్యాప్తి లేదన్న కేంద్ర కార్యదర్శి లవ్ అగర్వాల్

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): చైనా ర్యాపిడ్ టెస్ట్ కిట్లను ఇక నుంచీ వాడరాదని రాష్ట్రాలను ఐసీఎంఆర్ ఆదేశించింది. చైనా ర్యాపిడ్ టెస్ట్ కిట్స్‌లో నాణ్యత లోపించిందని ప్రకటించిన ఐసీఎంఆర్ ఆయా కిట్లను చైనాకు వెనక్కు పంపించాలని ఆయా రాష్ట్రాలను కోరింది. ఇక దేశవ్యాప్తంగా సోమవారం ఒక్కరోజే 1396 కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి. వైరస్ మహమ్మారి బారినపడి ఇప్పటివరకూ 872 మంది మరణించారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 6185 మంది కోలుకుని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారని తెలిపింది. మూడు రాష్ట్రాల్లోనే 68 శాతం పాజిటివ్ కేసులున్నాయని పేర్కొంది. కరోనా వైరస్ నుంచి రికవరీ రేటు 22.17 శాతం పెరగడం ఊరట కలిగిస్తోందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఇక దేశవ్యాప్తంగా 20,835 కేసులు చురుగ్గా ఉన్నాయని చెప్పారు. లాక్‌డౌన్ ఉల్లంఘనులపై రాష్ట్రాలు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. రైతులకు కొన్ని సడలింపులు ఇచ్చామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. కరోనాపై మరో గుడ్ న్యూస్ చెప్పారు. కరోనా సోకి కోలుకున్న వారి నుంచి కరోనా తిరిగి వ్యాప్త

కరోనా కట్టడికి అనుక్షణం అప్రమత్తం: మంత్రి జగదీశ్‌రెడ్డి

ప్రజలు లాక్‌డౌన్ నిబంధనలను పాటించాలి
ఉమ్మడి జిల్లాలో కంట్రోల్ అయ్యింది
ధాన్యం కొనుగోళ్లకు ఢోకా లేదు
కలెక్టరేట్‌లో సమీక్షించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నల్లగొండ,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరోనా వైరస్‌పై అనుక్షణం అప్రమత్తంగా ఉన్నామని, దీంతో కరోనా కట్టడి అయ్యిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యలపై నల్లగొండ కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం సూర్యాపేటలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని, గత ఆరు రోజులుగా ఒక్క పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదని చెప్పారు. కరోనా వైరస్ వ్యాప్తిని నిలువరించడానికి ప్రజలు తప్పనిసరిగా లాక్‌డౌన్ నిబంధనలను పాటించిలని విజ్ఞప్తి చేశారు. కనపడని శత్రువు కరోనా వైరస్.. అటువంటి వైరస్ మీద జరుపుతున్న యుద్ధంలో ప్రజలు సైనికుల్లా పోరాడాలని, అందుకు పాటించాల్సింది స్వీయ నియంత్రణ, భౌతిక దూరమే' అని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లనే తెలంగాణలో కరోనా వైరస్ నియంత్రణ జరిగిందని కొనియాడారు. సూర్యాపేట మార్కెట్‌లో వైరస్ ప్రబలడం మన దురదృష్టమని, అయినా భయపడాల్సిన అవసరం లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రజల్లో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు ముందుండాలని ఆయన కోరారు. ఇటువంటి పరిస్థితులను త్వరితగతిన అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, అందుకు ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయిన పేదలకు, వలస కూలీలకు ప్రభుత్వం బియ్యం, నగదు అందించిందని గుర్తు చేశారు. కరోనా కట్టడికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. పారిశుధ్య కార్మికులు, పోలీస్, వైద్య సిబ్బందికి నిత్యావసరాలు, పండ్లు, కూరగాయలు పంపిణీ చేశామన్నారు. కరోనా నియంత్రణకు ప్రజలు స్వీయ నిర్బంధం పాటించాని మంత్రి కోరారు. కష్టకాలంలో పేదలకు దాతలు అండగా నిలువడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు వచ్చాయని, ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అకాల వర్షాలు వస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు చర్యలు తీసుకున్నామని, తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు.ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లా అగ్రభాగాన నిలిచిందని.. సూర్యాపేట జిల్లాలో దిగుబడి ఊహించని రీతిలో రికార్డు సాధించిందని ..ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అహోరాత్రుల శ్రమ దాగి ఉందని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోళ్ల అంశంపై గ్రామాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. యావత్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ధాన్యం కొనుగోళ్లలో ముందుంటే, అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉండడం విశేషమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగితే అందులో ఐదు లక్షల మేర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన జిల్లాగా ఉమ్మడి నల్లగొండ నిలిచిందన్నారు. వ్యవసాయ శాఖ చరిత్రలోనే ఇది మొదటిసారి అని తెలిపారు. సూర్యాపేట జిల్లాకు కాళేశ్వరం జలాలు ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన వరమేనన్నారు. గన్నీ బ్యాగులను ఎప్పటికప్పుడు ఐకేపీ కేంద్రాలకు తరలించడంతోపాటు రైస్ మిల్లర్లతో అధికారులు జరిపిన సమన్వయం కూడా ధాన్యం కొనుగోళ్ల వేగవంతంగా జరగడానికి దోహదపడిందన్నారు. ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని మిగతా ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, నోముల నర్సింహయ్య, రవీంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్, అధికారులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర కదలికలను సులభతరం చేయండి : నితిన్ గడ్కరీ

ఢిల్లీ, ఏప్రిల్ 29: అంతరాష్ట్ర సరిహద్దుల్లో నిత్యావసర వస్తువుల వాహనాల కదలికలను సులభతరం చేసేలా చర్యలు తీసుకుకోవాల్సిందిగా రాష్ట్రాల రోడ్లు, రవాణాశాఖ మంత్రులకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

రవాణా అంశాలపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ... యాప్ ఆధారిత బైక్ టాక్సీల వినియోగాన్ని అమల్లోకి తేవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో. ఇది వ్యవసాయ వర్గాలకు ఎంతో ఉపయుక్తమన్నారు. అదేవిధంగా అంతరాష్ట్ర సరిహద్దుల్లో నిత్యావసర వస్తువులు తరలించే ట్రక్కులు, లారీల ప్రయాణానికి మార్గాన్ని సుగుమం చేసేలా మరింత వేగవంతగా చర్యలు చేపట్టాలన్నారు.

పాలమూరులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28: తెలంగాణ రాష్ట్రసమితి 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత పాలమూరులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి మందులు అందజేశారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మహబూబ్‌నగర్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో సుమారు నాలుగు వందల కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

రెండో దశలోనూ ఆక్వా రైతులకు మేలు

సీఎం జగన్ చొరవతోనే రొయ్యలకు గిట్టుబాటు ధర
తల్లి రొయ్యలు అమెరికా నుంచి దిగుమతికి కేంద్రం అనుమతి
కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వం కృషి దేశానికే ఆదర్శం.
రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి మోపిదేవి వెంకట రమణ

అమరావతి,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ఆక్వారైతులను ఆదుకొని గిట్టుబాటు ధరలను కల్పించి ఉత్పత్తులకు అధిక ధరలకు పంటను అమ్ముకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించడం ద్వారానే సాధ్యమైందని రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్యశాఖ మంత్రి మోపిదేవి వెంకట రమణ అన్నారు. సచివాలయం నాల్గవ బ్లాక్ ప్రచార విభాగం ఎదురుగా ఉన్న పచ్చిలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. దేశంలో ఆక్వారంగం ద్వారా అత్యధిక ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో కరోనా నియంత్రణకు తీసుకుంటున్న చర్యలతో పాటుగా ఆక్వా రంగం అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలతో పాటుగా దేశంలో ఆక్వా ఉత్పత్తులు రాష్ట్రం నుంచే 55 శాతం ఎగుమతులు జరుగుతున్న విషయాన్ని మంత్రి వివరించారు. రైతుల ఉత్పత్తులను నేరుగా ఎగుమతులు చేయించడానికి తొలిసారిగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆక్వా ఉత్పత్తులకు నష్టం రాకుండా చూసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి అన్నారు.

ఆక్వా ఉత్పత్తుల అమ్మకాలకు సంబంధించి రవాణా చేపట్టేందుకు కేంద్రంతో మాట్లాడి రైతులు నష్ట పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ అమెరికా నుంచి తల్లి రొయ్య పిల్లలను కార్గో ప్రయాణ సాధానాల ద్వారా తెప్పించేందుకు ప్రయత్నం చేసిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ఇప్పటికే ఆక్వా తల్లి రొయ్యలను తెప్పించేందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. దేశంలో రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలు 550 ఉంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 420 వరకు ఉండటం గొప్ప విషయమన్నారు. ఈ క్రమంలో తల్లిరొయ్య మార్కెట్ కు రాగానే సీడ్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో హేచరీస్ యజమానులు రొయ్య పిల్లల ధరలను 30 పైసల నుండి 35 పైసలలోపే రైతులకు అమ్మాలని సూచించారు. అంతకు మించిన ధరలకు ఎవరైనా హేచరీ యజమానులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందన్నారు. రానున్న రోజులు ఈ ఆక్వా రంగానికి ముఖ్యమంత్రి ఆలోచనలు కారణంగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తద్వారా ఆక్వా ఉత్పత్తులను లాభాలకు అమ్ముకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రస్తుత తరుణంలో రవాణా సౌకర్యాలు లేకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డ్వాక్రా సంఘాల ద్వారా అమ్మకాలు చేపట్టే ప్రకియకు శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యలు, అవలంభిస్తున్న విధానాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇటీవల గుజరాత్ లో బతుకుదెరువు కోసం చేపల వేటకు వెళ్లి లాక్ డౌన్ కారణంగా అక్కడే చిక్కుకుపోయిన ఏపీకి చెందిన సుమారు 4 వేలమంది జాలరులను రాష్ట్రానికి తీసుకురావడానికి ముఖ్యమంత్రి కేంద్రంతో చర్చలు జరిపిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. జాలర్లను క్షేమంగా తీసుకురావడానికి కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ తో మాట్లాడారని గుర్తుచేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకుంటూ ముఖ్యమంత్రి వారి ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. అంతకుముందు సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యాలయంలో హేచరీ యజమానులతో జరిగిన వీడియో సమావేశంలో మంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్యతో పాటు సంబంధిత శాఖాధికారులతో ఆక్వా రైతులకు అందించాల్సిన సీడ్ ఉత్పత్తులపై మంత్రి మోపిదేవి వెంకటరమణ సమీక్షించారు.

లాక్‌డౌన్‌తో సొంతూరు చేరాలన్న తపన

ఇంటికి చేరే లోపే కాటికి చేరిన యువకుడు

లక్నో,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడి నేపథ్యంలో దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన నేపథ్యంలో అక్కడక్కడా అనుక దుస్సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఎక్కడి వారు అక్కడే ఉండాలని.. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారు కూడా ఎక్కడికక్కడే ఉండాలని ఆదేశాలు జారీచేసింది ప్రభుత్వం. కానీ కొందరు మాత్రం అవన్నీ పట్టించుకోకుండా.. వారి వారి స్వస్థలాలకు కాలి నడకన ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అనేక మంది ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. తాజాగా యూపీలో కూడా ఇలాంటి ఘటన ఒకటి చోటుచేసుకుంది. శ్రావస్తి జిల్లా క్వారంటైన్ సెంటర్‌లో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ముంబై నుంచి తన గ్రామానికి కాలినడకన చేరుకున్నట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన మాలిపూర్ పీఎస్ పరిధిలోని మర్జన్వా గ్రామంలో చోటు చేసుకుంది. సదరు యువకుడు మహారాష్ట్ర నుంచి బహ్రాయిచ్ వెళ్లే మార్గంలో గ్రామానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే గ్రామంలో ఉన్న క్వారంటైన్ సెంటర్‌లో యువకుడిని ఉంచారు. అయితే సెంటర్‌లోకి వచ్చిన 14గంటలు కూడా గడవకముందే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో విషయం తెలుసుకున్న ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసులు క్వారంటైన్ సెంటర్‌కి చేరుకున్నారు. ఆ యువకుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

కరోనాపై పోలీసులు ప్రచారం

రోడ్డుపైకి రావద్దంటై వినూత్నంగా హెచ్చరికలు

నిర్మల్,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడికి నిర్మల్ జిల్లా పోలీసులు సరికొత్త పద్ధతిలో ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో పాజిటివ్ కేసులు పెరగడంతో పాటు, లాక్‌డౌన్ ఉల్లంఘించడంతో ప్రజలకు నచ్చ చెప్పేందుకు పోలీసులు వినూత్నంగా రంగంఓలకి దిగారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనావైరస్ రోజురోజుకు భయంకరమైన పరిస్థితుల్లో విజృంభిస్తుండటంతో ప్రజలకు అర్థమవ్వాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ శ్రీ.సి.శశిధర్ రాజు ఆదేశాలమేరకు నిర్మల్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిర్మల్ డివిస్పీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరోనా వైరస్ హెల్మెట్ దరించడంతో పాటు కరోనవ్యాధి ఆకారం మాదిరిగా కలిగిన వేషధారణలతో ప్రజలకు అవగాహన కలిపించారు. ప్రతిరోజు ఊహించనిరీతిలో వ్యాధి తీవ్రత పెరుగు తున్నప్పటికి ప్రజల్లో మార్పు రాకపోవడం విచారకరమని అందుకే ప్రజలు అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ పాటించి పోలీసులకు సహకరిస్తారనే ఉద్దేశంతో వ్యాధి ఆకారంగా వినూత్న వేశధారణతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. లాక్‌డౌన్ నిబంధనలు పాటిస్తూ అత్యవసరంమైతేనే బయటకు వస్తే సామాజిక దూరం పాటిస్తూ మాస్కు ధరించాలి, ద్విచక్రవాహనంపై ఒక్కరూ, కార్లలో ఇరువురికి మాత్రమే ఉన్నాడలి అని సూచించారు. ప్రజలు దీని తీవ్రతను అర్థం చేసుకుని మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటించాలని అన్నారు.

దేశంలో అత్యధిక టెస్టులు ఎపిలోనే

నెలరోజుల్లో టెస్టింగ్ సౌకర్యాలు పెంచాం
రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లను ఇప్పటికే గుర్తించాం
80శాతం మందికి కరోనా ఉందోలేదో తెలియదు
ప్రజలతో సిఎం వైఎస్ జగన్

అమరావతి,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): దేశంలోనే అత్యధిక కరోనా వైరస్ టెస్టులు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ప్రతి 10 లక్షల జనాభాకు 1396 టెస్టులు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈనెల రోజుల్లో టెస్టింగ్ సౌకర్యాలను పెంచుకున్నామని, కరోనా వైద్య పరీక్షల కోసం రాష్ట్రంలో 9 వీఆర్‌డీఎల్, 44 ట్రూనాట్ ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేశామన్నారు. సోమవారం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు 74,551 టెస్టులు చేశామని వెల్లడించారు. లాక్‌డౌన్‌కు సహకరిస్తున్న ప్రజలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లను ఇప్పటికే గుర్తించామన్నారు.

రెడ్‌జోన్‌లో 63, ఆరెంజ్ జోన్‌లో 54, గ్రీన్ జోన్‌లో 559 మండలాలున్నాయని, 5 కోవిడ్ క్రిటికల్ కేర్ ఆస్పత్రులు ఏర్పాటు చేశామని తెలిపారు. క్వారంటైన్ సెంటర్లలో అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రజల్లో అనేకులకు ఎవరికి కరోనా ఉందో ఇప్పటికీ తెలియదని వ్యాఖ్యానించారు.

కరోనావ్యాధి సోకితే అంటరానితనంగా భావించొద్దని, జాగ్రత్తలు తీసుకుంటే కరోనా నయమైపోతుందన్నారు. కరోనా ఉన్నట్లుగా 80శాతం మందికి తెలియనే తెలియదు. ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే కరోనా వ్యాపిస్తుంది. 81శాతం మందికి ఇళ్లల్లో ఉంటేనే నయమవుతున్నాయి. కేవలం 14 శాతం మంది మాత్రమే ఆస్పత్రికి వెళ్లే పరిస్థితి. రోగ నిరోధకశక్తి పెంచుకునేలా ఆహారపు అలవాట్లు ఉండాలి. రెడ్, ఆరెంజ్ జోన్లలో చేసిన 70శాతం పరీక్షల్లో...1.61 శాతం మాత్రమే పాజిటివ్ కేసులొచ్చాయని వివరించారు. భౌతికదూరం కచ్చితంగా పాటించాలి. మనిషికి, మనిషికి మధ్య ఒక మీటర్ దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే ప్రతి ఇంటికి మాస్కులు అందిస్తున్నాం. ప్రతి మనిషికి మూడు మాస్కులు ఇవ్వాలని ఆదేశాలిచ్చామని తెలిపారు. 40 వేల బెడ్స్‌లో 25 వేలు సింగిల్ ఐసోలేషన్ బెడ్స్ ఉన్నాయి. ప్రతి ఆస్పత్రిలో మాస్కులు, ప్రొటెక్షన్ కిట్లు అందుబాటులో ఉన్నాయి. కోవిడ్ ఆస్పత్రుల్లో అదనంగా డాక్టర్లు, నర్సులు, టెక్నీషీయన్లను భర్తీ చేశాం. 14410 టెలీమెడిసిన్ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. ఇప్పటికే మూడుసార్లు కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించాం. ఆర్థికలోటు ఉన్నా.. సామాన్యుడికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నాం. నెలరోజుల్లో మూడుసార్లు రేషన్ అందించే ఏర్పాట్లు చేశాం. ప్రతి పేద కుటుంబానికి రూ.వెయ్యి సాయం అందించాం. 56 లక్షల మంది అవ్వాతాతలకు పెన్షన్ అందించామని జగన్ తెలిపారు.

ఐదు ఈశాన్య రాష్ట్రాల్లో కరోనా నిల్

-ప్రకటించిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ఈశాన్య ప్రాంతంలోని ఎనిమిది రాష్ట్రాలకుగాను ఐదు రాష్ట్రాలు కరోనా వైరస్ నుంచి పూర్తిగా విముక్తి పొందాయని ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. కరోనా విముక్త రాష్ట్రాల్లో సిక్కిం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, త్రిపుర ఉన్నాయన్నారు.

అసోం, మేఘాలయా, మిజోరాం రాష్ట్రాలు ఇంకా కరోనా నుంచి పూర్తిగా విముక్తి పొందలేదని మంత్రి జితేంద్ర చెప్పారు. అయితే ఆ మూడు రాష్ట్రాల్లో కూడా ఇటీవలి కాలంలో కొత్త కేసులేవీ నమోదు కాలేదని చెప్పారు. మార్చి 30 నుంచి ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ద్వారా ఈశాన్య రాష్ట్రాలకు నిరంతరాయంగా నిత్యావసర సరుకులు చేరవేస్తున్నామని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో ఈశాన్య రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి చర్యలు చేపడుతున్నాయని, షిల్లాంగ్ ప్రధాన కార్యాలయంగా ఉన్న ఈశాన్య అభివృద్ధి మండలి అద్భుతమైన సమన్వయంతో పనిచేస్తున్నదని ఆయన ప్రశంసించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: కోమటిరెడ్డి

నల్లగొండ,ఏప్రిల్27(ఆర్ఎన్ఎ): అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని నాంపల్లి మండలంలో వడగండ్ల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు. పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.

కరోనాపై పోరుకు కాకతీయ స్టోన్‌క్రషర్స్ రూ.5లక్షల విరాళం

వరంగల్ రూరల్, ఏప్రిల్ 28: కరోనా వైరస్‌పై పోరాడుతున్న ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారు దాతలు. అన్నార్థులకు ఆహారం అందించడంతోపాటు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ముందుకువచ్చి తమ సహృదయాన్ని చాటుకుంటున్నారు. ఇందులోభాగంగా వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన కాకతీయ క్రషర్స్ యజమానుల సంక్షేమ సంఘం రూ. ఐదు లక్షల విరాళంగా ప్రకటించారు. సంబంధిత చెక్కును రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అందించారు. ఈ మొత్తాన్ని పాలకుర్తి నియోజకవర్గంలో కరోనా నిర్మూలనకు వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు. పాలకుర్తి మండల కేంద్రంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులును పంపిణీ చేశారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

కర్నాటక పోలీసులు అత్యుత్సాహం

సిఆర్‌పిఎఫ్ జవాన్‌కు బేడీలు

బెంగళూరు,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ఎన్నో మంచి పనులతో ప్రజల మన్ననలు పొందుతన్న పోలీసులు చిన్నిచిన్న తప్పులతో వివాదాలకు కేంద్ర బిందువు అవుతున్నారు. దీనికితోడు అనవసర ఆరోపణలు ఎదురోక్కవాల్సి వస్తోంది. ఇలాంటి ఘటనే ఒకటి కర్నాటకలో చోటు చేసుకుంది. సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్సు(సీఆర్‌పీఎఫ్), కర్ణాటక పోలీసుల మధ్య లాక్‌డౌన్ చిచ్చు రాజేసింది. తమ జవాన్‌పై కర్ణాటక పోలీసులు లాఠీలతో దాడికి పాల్పడ్డారని, బేడీలు వేసి, పోలీసు స్టేషన్ దాకా నడిపించుకుంటూ తీసుకెళ్లారని సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు ఆరోపిస్తున్నారు. బాధిత జవాన్‌కు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం కర్ణాటక డీజీపీ ప్రవీణ్ సూద్‌కు లేఖ రాశారు. సీఆర్‌పీఎఫ్‌కు చెందిన కోబ్రా దళంలో సచిన్ సావంత్ జవాన్ గా పనిచేస్తున్నాడు. అతడి స్వస్థలం కర్ణాటకలోని ఎగ్జాంబా గ్రామం. ప్రస్తుతం సెలవులో ఉన్నాడు. 23న సావంత్ తన ఇంటి ముందు బైక్‌ను క్లీన్‌చేస్తుండగా పోలీసులు అటుగా వచ్చారు. లాక్‌డౌన్ అమల్లో ఉంది, ఇంట్లో ఉండకుండా బయట ఎందుకు ఉన్నావంటూ ప్రశ్నించారు. అంతేకాకుండా మాస్కు ఎందుకు ధరించలేదని నిలదీశారు. సావంత్ కూడా గట్టిగా బదులిచ్చారు. దీంతో పోలీసులు ఆగ్రహంతో అతడిపై దాడికి పాల్పడ్డారు. చేతికి బేడీలు వేశారు. పోలీసు స్టేషన్‌కు తరలించారు. లాకప్‌లో గొలుసులతో బంధించారు. అతడిపై కేసు నమోదు చేశారు. ఈ దృశ్యాలన్నీ స్థానికుడొకరు తన సెల్‌ఫోన్‌లో బంధించాడు. ఈ వీడియో వైరల్‌గా మారింది.

ప్రత్యేక కస్టమర్ స్కీమ్‌తో 'కల్కో బాచావో' ప్రచారాన్ని ప్రకటించిన అంపియర్

హైదరాబాద్, ఎప్రిల్, 28: గ్రీన్స్ కాటన్ యాజమాన్యంలోని ఎలక్ట్రిక్ మొబిలిటీ అనుబంధ సంస్థ ఆంపియర్ ఎలక్ట్రిక్ వెహికల్ పర్యావరణ అనుకూల ప్రచారమైన కల్కో బాచావోను ప్రకటించింది. మెరుగైన ఆరోగ్యం, అధిక పొదుపు, మంచి వాతావరణం, బలమైన భవిష్యత్తును సృష్టించడానికి. కస్టమర్లకు మరియు కరోనా యోధులకు వారి ప్రధాన చలనశీలత అవసరాన్ని తీర్చడానికి ఆంపియర్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను పరిగణించడంలో సహాయపడటానికి ఈ సామాజిక సంక్షేమ ఆధారిత ప్రచారానికి ప్రత్యేక కస్టమర్ ప్యాకేజీల మద్దతు ఉంది. రూ. 999 తక్కువ చెల్లింపుతో ఆన్‌లైన్ ద్వారా ప్రీ – బుక్ ఆఫర్లను కంపెనీ ప్రారంభించింది. డీలర్షిప్ స్టోర్లలో సులభ ఈఎంఐలు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారులు వెహికల్ను లాక్‌డౌన్ తరువాత డెలివరీ తీసుకోవచ్చు. బాధ్యతాయుతమైన బ్రాండ్‌గా దేశంలో చైతన్యానికి కారణమైన ఆంపియర్ ఈ కొత్త ప్రచారం ద్వారా ఆరోగ్య అవగాహన ఉన్న పౌరులను ఉద్దేశించి దీర్ఘకాలంలో సరసమైన మరియు స్థిరమైన స్మార్ట్ ఉత్పత్తులను కొనాలని ఎదురుచూస్తున్నారు. కోవిడ్ మహమ్మారితో, ఆరోగ్యం, సంపద రక్షణ గణనీయమైన ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఆంపియర్ ఎలక్ట్రిక్ స్కూటర్లు పర్యావరణ చేతన బీ2సీ, బీ2బీ కస్టమర్ సమూహాలకు ప్రత్యేకమైన విలువ ప్రతిపాదనతో మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. సంప్రదాయ పెట్రోల్ స్కూటర్లకు జీల్ వంటి హై స్పీడ్ వేరియంట్ మంచి ప్రత్యామ్నాయం. ఎందుకంటే ఇది గొప్ప టార్క్, స్పీడ్, కంఫర్ట్ మొత్తం పనితీరును అందిస్తోంది. దీనికి భారీ, తక్కువ బరువు గల రైడర్స్ ప్రాధాన్యత ఇచ్చారు. రైడ్ షేర్, బిగ్ బాస్కెట్ వంటి ఈ – కామర్స్ హోమ్ డెలివరీ అనువర్తనాల వంటి హెవీ డ్యూటీ అనువర్తనాల కోసం జనాదరణ పొందిన ఎంపికలలో ఉత్సాహంగా ఉండటానికి నాణ్యత మరియు విశ్వసనీయత కారణం. తక్కువ స్పీడ్ వేరియంట్లు పాఠశాల , కళాశాల విద్యార్థులకు, గృహిణులకు, లైసెన్స్ లేకుండా ఈ స్కూటర్లను నడపగల సీనియర్ సిటిజన్లకు అనుకూలంగా ఉంటాయి. కస్టమర్లు ఇప్పుడు తమ బడ్జెట్ గురించి పెద్దగా చింతించకుండా ఎలక్ట్రిక్ స్కూటర్ కొనడానికి ఆఫర్లను పొందవచ్చు. ఎలక్ట్రిక్ స్కూటర్‌లో సున్నా ఉద్గారాల అదనపు ప్రయోజనం గాలి నాణ్యతను గణనీయంగా మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,